# అత్తగారూ లంకెబిందెలూ



## భానుమతీ రామకృష్ణ

మా అత్తగారికి ఉన్నట్టుండి నాడీ జ్యోతిషుల్నిచూస్తా లనే పిచ్చి పట్టుకుంది. ఆ యుస్త్రా యాన్ని గురించిగాదు ఆవిడఆద్రా చిన్నప్పుడు జ్యోతిష్యులు మా అత్త గారి జాతకం చూసి, చాలా అదృష్ట జాతకం అనీ ఆమె వృద్ధాప్యంలో ఆమెకు లంకెబిందెలు దొరుకుతా యనీ 'నాడీ' గ్రంధాలు చదివి చెప్పా రట... యింకా కొంతమంది పెద్ద పెద్ద జ్యోతిష్యుల్ని విచారిస్తే అదే విషయం మరీ మరీ నొక్కి వక్కా ణించారట ... యింతమంది చెప్తే నమ్మకపోవడం ఎలా! "పుడుతూనే

లంకెబిందెల్లో పుట్టావు అదృష్టం అంటే నీదేతల్లీ, అందుక కాబోలు నాకు తెలీకుండా కని న్ను "అమ్మణ్ణీ" అని పిలుచు వా లని పించింది ... ఆ రా బో యే అల్లు డెవడో చాలా అదృష్ట వంతుడు" అంటూ మా అత్తగారి ండ్రిగారు మహదానందపడి యి ఆ జ్యోతిష్యులందరి పట్టు పంచలూ, నూట దహార్లూ బహుమానం యిచ్చి ంపించా రట— ఆనాటి నుండీ 'అమ్మణ్ణీ' అని పిలవడంతో బాటు నిక్షేపం, నిక్షేపం" అని కూడా చ్చేవారట మా అత్తగార్ని వాళ్ళ న్నగారు— ఆయనట్లాపిలుస్తూంటే ప అత్తగారి మేనత్తకు మహ చెడ్డ ఒళ మంటగా

వుండేదట — కారణం ఏమిటంటే మా అత్తగారంటే ఆ మేనత్తకు సరి పడేది కాదట - మా అత్తగారి పెద్దక్కంటే ఆమెకు పంచప్రాణా లూనట — మా అత్తగారికి దొరు కుతాయన్న లంకెబిందెలు ఆ పెద్ద క్కకు దొరుకుతాయని జ్యోతిష్యులు చెప్పినట్లయితే ఆ మేనత్త సంతోష పడేదేనట— కాని తనకు దొరుకుతా యని జ్యోతిష్యులు చెప్పేసరికి ఆవి డికి కుళ్ళుపట్టుకుని ఆ జ్యోతిష్యులు చెప్పిందంతా అబద్ధం కావాలని లోలోపల కోరుకునేది — అప్ప టికీ వుండబట్టలేక ఒకసారి పైకి అన్నదటగూడా — "ఆ ఏమిటో! యీ జ్యోతిష్యులు చెప్పిందంతా జరుగుతుందా, ఏమన్నానా! యిట్లాం

టివి ఎన్ని వినలేదూ! —మా బావ గారి అల్లుడికి యిట్లాగే ఏదో నిధి దొరుకుతుందని జ్యోతిష్యులు చెప్తే దానికోసం చాలా డబ్బు దండుగ చేసుకున్నాడు— అట్లాగే మా అత్త గారి వూర్లో ఒకతనికి లంకెబిందెలు దొరుకుతాయని ఎవరో చెప్తే చివ రికి దొరకనూ లేదు పాడూ లేదు. కొంపా గోడూ కూడా అమ్ముకుని జ్యోతిష్యుల వెంట తిరుగుతూండే వాడు... జ్యోతిషాలు నమ్ముకుంటే అయినట్టే..." అంటూ తేలిగ్గా చప్పరించేదట. ఆ విణ్ణి చూస్తే అందుకే మా అత్తగారికి ఒళ్ళుమండి పోయేదట... "చూడవే! ఆ కాలం పెద్దవాళ్ళకు ఎంత చుప్పనాతి బుద్ధులో! .."అని మా అత్తగారు


JEYRAD
RADIO

అధునాతనమైన
రూపు రేఖలు
వీనుల విందైన
ధ్వని ప్రసారం
సరసమైన ధర



మాడల్ ఎ. 303
6 వాల్వులు ఎ. సి. 3 బ్యాండ్స్
వెల : రు. **250,**
ఎక్సైజ్‌డ్యూటీ రు. **28.**
(స్థానిక పన్నులు అదనం)

తయారీ :
జేరాడ్ ఎలక్ట్రానిక్
ఇండస్ట్రీస్
38, మింట్ స్ట్రీట్, మద్రాసు-3



నాతో అంటూండేవారు అప్పుడప్పుడూ — యింకో విషయంలో గూడా ఆ మేనత్త మా అత్తగార్కి అన్యాయం చేసిందట — చిన్నప్పు తల్లిని పోగొట్టుకున్న మా అ గారూ, ఆమె యిద్దరక్కలూ సమానంగా పెట్టుకోవాల్సిన వాళ్ళ అమ్మ గారి నగలన్నీ తనకు అభిమాన పాత్రురాలైన మా అత్తగారి పెద్దక్కకే అలంకరించి, మిగతా రెండో అక్కకువేసి, మా అ గారికి ఏమీ లేకుండా చేసేద ఆ మేనత్త ... పైగా అనేద "నీ కేమ్మా!...లంకెబిందెలొస్తాయి బోలెడు నగల్తోనూడబ్బుతోనూ.. పాపం వాళ్ళకేం వస్తాయి!— వున్నవి వేసుకోవాల్సిందేగా!.:. అని ... పాపం మా అత్తగారు ఏమి చెప్పలేక కండ్లనీళ్ళు పెట్టుకునేద "ఆ ముసలి పీనుగు అట్లా ఏ పించేదే!...పోతే పోన్లే ఏనా కైనా నిక్షేపం నాకు దొరికి చాలు యీ కుళ్ళు పీన్గ ఏమన కుంటే నాకేం! అనుకుని వూ కోనేదాన్ని." అని మా అత్తగారు అంటూంటే,

"అసలా జ్యోతిష్యులు ఏం రాశారో ఆ కాగితాలు మీ దగ్గర అట్టే పెట్టుకున్నారా"! అని అడిగాను.

"ఓ యస్! వున్నాయే! వుండు తెస్తాను ..." అంటూ హడావిడిగా లోపలి కెళ్ళారు ... మా అత్తగారు జాలీ మూడ్ లో వున్నప్పుడు యింగ్లీషు మాటలు కొన్ని దొర్లిస్తుంటారు ... మనవడు ఎప్పుడైనా ఆవిణ్ణి ఉడికిస్తే "ఏయ్ డామ్" ... అంటూ మీది మీది కెళ్ళి వాడి బుగ్గలు పట్టుకు సాగదీస్తుంది ... ఇంట్లో కాఫీ పొడి అయిపోయిందని చెప్పడానికి "యిదుగో నేవ్ యింట్లో కాఫీపొడి "నిల్" రేప ప్రొద్దుటే నాకు "నో కాఫీ" అంటారు. మాటలు యింకా కొన్ని ఆమె మూడ్నిబట్టి నోట్లో కలకండ పెట్టివుంటే సందర్భాన్నిబట్టి దొర్లిం చేస్తుంటారు ... లోపల్నుంచి ఒక చిన్న దంతం పెట్టె తీసుకొచ్చింది, పురుగులుతిని చిల్లులుపడి శిథిలావస్థలోవున్న యాభై ఏళ్ళనాటి కాగితం ఒకటి బయటికి తీసింది... పట్టుకుంటే పొడి అయిపోయేట్లున్న ఆ కాగితంలో అక్షరాలు అలుక్కుపోయి చదవడానికి వీల్లేకుండా వున్నాయి... ఆమె అక్కడకూడా చదివి వినిపించింది వాళ్ళ నాన్నగారి దస్తూరి. ఇంకా చాలా కాగితాలుండవనీ, అవన్నీ కాలగర్భంలో కలిసి పోయాయనీ, లంకెబిందెల విషయం వ్రాసిన కాగితం ఎట్లాగో తాను భద్రంగా దాచాననీ అసలు ఆ జ్యోతిష్యులు ఏంచెప్పారో అన్నీ తనకు కంఠోపాఠంగా వచ్చునుగనక కాగితాల అవసరమే లేదనీ మా అత్తగారు చెప్పారు—

"ఈ విషయం మామగారికి తెలుసా!" అని అడిగాను.

"ఆహా! భేషుగ్గా తెలుసు. పెళ్ళయినాక ఒకటి రెండుసార్లు వారితో అన్నాను లంకెబిందెల సంగతి— అబ్బ - నీ మొగుడి లాగే ఆయన గూడా ఏదన్నా శుభమా అంటూ మంచి విషయం చెప్తే చన్నీళ్ళు చల్లినట్లు తేలిగ్గా నవ్వేసేవారే- అటు వంటప్పుడు ఎదుటి వాళ్ళకెట్లా వుంటుందో చెప్పు! ఒళ్ళు మండదూ! —ప్ప— ఏమిటో మహాలక్ష్మిలాగా యింత నిధీ నిక్షేపంతో నేను వాళ్ళయిలు మెట్టానే, అనే సంతోషం లేకపోగా, నేను లంకబిందెల సంగతి ఎత్తితే ఏమనేవారో తెలుసా!..."ముందునీకు వృద్ధాప్యం రానీ! ... యింకా చాలా కాలం వుందిగా! అందాకా నేను వుంటానో వుండనో!... యిప్పట్నుంచే ఎందుకు చెపుతావు!..." అనేవారు ... ఏం మాటలే అవీ!... తను అన్నట్లుగానే వెళ్ళిపోయారుగద! ... ... అసలాయనకు జాతకాలంటే నమ్మకం లేదే! — లంకెబిందెలు

**OUR PUBLICATIONS**

MATRICULATION (Text )

1. Indian History
by B. S. L. Hanumantha Rao 3.

2. Civics
by B. S. L. Hanumantha Rao 2.

3. Lakshmi Ganitam
(General Maths)
by K. Raghava chari 3-

**QUESTIONS and ANSWER**

1. Physics
by Prasada Rao and others 3-

2. Chemistry
by R. Seeta Rama Rao and others 3-

3. Biology
by C.V. Sivasankaram 4-

4 Indian History
by M. Rama rao 2-

**B. SC. QUESTIONS and ANSWERS**

1. Physical Chemistry
by A. Satyanarayana 3-

2. Inorganic Chemistry
by A. Satyanarayana 3-

3. Organic Chemistry
by R. SeethaRamaRao 5-

**PRE. UNIVERSITY EXAMINATIO**

1. Economics Text
By G. Subramanyam and others 4-

2. Chemistry Text
by R, Seetha Rama Rao and others 4-

3. Economics Questions & Answer
by G Subramanyam 1-5

TECHNICAL PUBLISHERS
NARASARAOPET.



నాకు దొరుకుతాయని వ్రాసిందంతా అబద్ధాలని ఆయన ఉద్దేశం. ఈ విషయంలో ఆయనా, మా మేనత్తా ఒకటేనే. మా మేనత్త చిన్నప్పుడు మా అమ్మ నగ లివ్వకుండా అన్యాయం చేసినట్లే మీ మామగారు కూడా చేశారే ... తనకు బహుమానంగా వాళ్ళ మేనత్త యిచ్చి వెళ్ళిన పదెకరాల పొలమూ, యిల్లూ తన వెధవప్ప చెల్లెలికి వ్రాసిచ్చారు ... అదేమిటీ పోనీ నా పేర బెట్టగూడదా అని అడిగితే, "ఆ నీకు వృద్ధాప్యంలో లంకెబిందెలు దొరుకుతా యన్నావుగా యింకా నీ కెందుకూ ?" అంటూ దెప్పడం మొదలెట్టారు. సరే పోతేపోన్లే నా నిక్షేపం నాకు దొరికితే చాలని వదిలేశాను. ఎందుకడుగుతావులే ... నాకు లంకెబిందెలు దొరుకుతాయని ఎంతమందికి కుళ్ళో! ఎంతమంది కళ్ళల్లో నిప్పులు పోసుకున్నారో చెప్పలేను—పోన్లే అంతా మన మంచికే అనుకుని లక్ష్యపెట్టేదాన్ని కాదు... ఎంతమంది ఎంతేడ్చినా నా అదృష్టం ఎవరు తీసేయగలరంటు!... ఆ విషయం నా లంకెబిందెల జాతకంలోనే వ్రాసిపెట్టి వుందే! — వాళ్ళ దగ్గరున్న అయిదూ ఆరు అఖండ జాతకాలో నా దొకటుటు... యింక అంతకంటే ఏం కావాలే! ... ఆ ఒక్కమాట చాల్దూ!...ఇదుగో ఇక్కడే ఎక్కడో రాశారు ఆ మాటగూడా—అంటూ ఆ పాత కాగితంలో ఓమూల కనిపించీ కనిపించని అక్షరాలు చూపించారు... ఆమె చూడకుండా గూడా ఆ కాగితాల్లో ఏది ఎక్కడ రాసిపెట్టారో చెప్పగలరని గ్రహించాను... యాభై ఏళ్ళనుండీ లంకెబిందెల కోసం ప్రతిక్షణం పలవరిస్తున్న ఆమెకా కాగితంలో వ్రాసిన విషయాలు కరతలామలకం ... కాని ఆమె చదివి చెప్పిందాన్నిబట్టి ఆలోచిస్తే చిక్కెక్కడంటే, ఆమె వృద్ధాప్యంలో లంకెబిందెలు దొరుకుతాయన్నారేగానీ, ఏ వయసులో దొరుకుతాయో జ్యోతిష్కులు చెప్పలా... ఫలానా వయసునుండి వృద్ధాప్యం వస్తుందీ, తర్వాత యిన్ని సంవత్సరాల్లో లంకెబిందెలు దొరుకుతాయీ అని వివరంగా చెప్తే బావుండేది... వూరికే 'వృద్ధాప్యంలో దొరుకుతాయి' అని వదిలేశారు ...

దానివల్ల మా అత్తగారు ఇ పంవత్సరాలూ మనశ్శాంతి లేకు వృద్ధాప్యం ఏ క్షణంలో వస్తు ఏమో అనే అందోళనతో గడపె వచ్చింది ... ఒక్కోసారి అద్దం ముఖం చూసుకుని ముడతలు ప అనుమానపడి వృద్ధాప్యంవచ్చేసి మోనని లంకెబిందెలకోసంఖంగా పడేవారట ... కాని అప్పట్లో ఆ వయసు నలభై గూడా దాటి గనక, అది వృద్ధాప్యం లెక్కకా చెప్పారట ... లంకెబిందెలు ఆమె ఏ వయసులో దొరుకుతా చెప్పకపోయినా, ఒక్క విష మాత్రం చెప్పి పుణ్యం కట్టుకున్నా జ్యోతిష్యులు ... అసలా ల బిందెలు ఎక్కడున్నాయో, ఎ దొరుకుతాయో చెప్పారు ... అ క్కతే ఆమె ఆశకు పట్టుకొమ్మ ఆ కొమ్మకు పూలు పూసి, కాయ కాని పండ్లు పండే సమయం వచ్చింది ... కాని దానికింక చిక్కొచ్చింది ... జ్యోతిష్య చెప్పిన ప్రకారం ఆ లంకెబిందె ఆమె వృద్ధాప్యంలో కట్టించేట వంటి సొంత యింట్లో దొరుకు యని చెప్పారు ... అదీ యి లోపలగాదు ... ఆ కట్టించబో యింటి పూజాగృహం దగ్గర్నుం నేరుగా తూర్పు వేపుకు యి గజాలదూరం రెండడుగుల లో తవ్వుకుంటూ వెళ్ళి, అక్కణ్ణుం దక్షిణం వేపుకు తిరిగి మ ముప్ఫయి గజాల దూరం మూడ గుల లోతు తవ్వుకుంటూ వె అక్కడో మామిడి చెట్టు వు టుంది ... దానికింద ఒక పుట్ట టుంది ... పాము మాత్రం అ దుండదు ... బయట తిరుగుతు టుంది ... ఆ పుట్టదగ్గర్నుంచీ పద గుల దూరంలో ఒక పడిపోయి పాత ప్రహరీగోడ వుంటుంది ... గోడవరకూ రెండడుగుల లోత రెండడుగుల వెడల్పూ వుండేట్టు తవ్వుకుంటూ పోతే ప్రహరీగోడ పక్కగానే గడ్డపారకు 'ఖంగ్' మని తగుల్తుంది ... అదే గుర్తు అని యిక లంకెబిందెల్లో ఏముంటాయోకూడా వ్రాశారు ... మొహిరీలూ, నవర్లు, వజ్రాలూ, కెంపులూ కలిసిననగలూ పచ్చలూ ముత్యాలూ గలిసిన హారాలూ, బంగారు నగలూ, వెండి రూపాయలూ; యిలాంటివి చాలా వుంటాయనీ, మొహిరీలన్నీకూడా నవాబుల కాలంనాటివనీ ఆడబ్బంతా నవాబుల కొలువులో పనిచేసిన కొందరు ధనికులు వారసుల్లేక లంకెబిందెల్లో భద్రంచేసి భూపాతం చేశారనీ అలా చేసేప్పుడు వాళ్లు కోరుకున్న దేమిటంటే ఎప్పటికైనా ఆ లంకెబిందెలు నవాబు కొలువులో పని చేసిన వంశ పరంపరకే దొరకాలనీ, ఆ వంశ పరంపర అక్కడ వున్నా సరే వెయ్యి మైళ్ళ దూరంలో వున్నా సరే ఆ లంకె బిందెలు భూమిలోనే నడుచు కుంటూ వచ్చి వాళ్ళకే దొరకాలనీ, చివరకు ఆ బిందెలు తవ్వి తీసేవాళ్లు కూడా తెలంగాణా వాళ్ళే అయి వుండాలనీ కోరుకుని బిందెలు పాతేశారట,

'ఆ తెలంగాణా వాళ్ళ కోరిక ఎంత బలమైందో చూశావంటే? .. నీకు తెలిసే వుంటుంది, మీ మామ గారి తాత ముత్తాతలు అక్కన్న మాదన్నలు. నవాబు కొలువులో వాళ్ళేగా, మా నాన్నగారికి కూడా తాత ముత్తాతలకు దాయాదులకే వాళ్ళు ... అందుకే ఆ వంశ పరం పరలో యిటు మా అక్కలకో అటు మీ మామగారికో అయన అప్ప చెల్లెళ్ళకో ఆ లంకెబిందెలు దొరి కేంత యోగ జాతకాలు కానందు వల్లా నా ఒక్క జాతకమే చాలా గొప్ప అదృష్ట జాతకం కావడంవల్లా ఆ బిందెలు నాకె దొరుకుతాయని నా వృద్ధాప్యంలో నే నెక్కడుంటే అక్కడికి వచ్చేస్తాయనీ యిన్ని వివ రాల్తో వ్రాశారే! ... అందుకే యిదంతా చూసి మా నాన్నగారు అప్పుడే అన్నారు 'నాకురాబోయే అల్లుడు తెలంగాణా వేపునుంచి వస్తాడు అని. అట్లా వస్తేనే అమ్మ ణ్ణికి లంకెబిందెలు దొరుకుతాయి ... అని ... వాళ్ళన్నట్లే మీ మామగారు ఆ వేపు వాడైనాడా! ... మరి అది జరిగినప్పుడు యిదెందుకు జరగ దాంట! ... అన్నట్లు యింకో కట్టు దిట్టం గూడా చేశారేవ్ ...! ఆ లంకెబిందెలు నేను తప్ప యింకె వరు ముట్టుకున్నా ఆ బిందెల్లోవున్న మొహిరీలూ, బంగారు కాసులూ, వజ్రాల నగలూ అన్నీ తేళ్ళూ, మండ్రగబ్బల్లా కనిపిస్తాయట ...' అన్నారు ఆ అదృష్టం, అర్హతా తన కొక్కత్తెకే లభించిందన్న గర్వంతో లోలోపల సంతోష పడి పోతున్న మా అత్తగారు ..

'చూశావుటే! అద్దమైనవాళ్లూ తవ్వి తీసేసుకుంటారేమోనని ఎంత బందోబస్తుగా రాశారో! ... ముందు లంకెబిందెలు దొరుకుతూనే, అమ్మాయిలకూ, నీకూ కావలసిన నగలూ, అబ్బాయికీ; నా మనవడికీ వజ్రాల ఉంగరాలూ, యింకా యింటికి వెండి సామాన్లూ గట్రా ఏమేం కావాలో చేయించే సేయాలనుకున్నాను ... ... ...

ఇరవై రెండు కేరట్ల బంగారం అసలు దొరికి చావదాయె ... అందు లోనూ మొహిరీలూ ఆ కాలంనాటి బంగారు కాసులూ అంటే అసలు మేలిం బంగారం అన్నమాట. ముష్టి యిరవై రెండేమిటీ! మేలిమి బంగారం అంటే యిరవై నాలుగు కేరట్లు పైమాటే! ... అయినదానికీ అట్లాంటి బంగారంలాంటి బంగారం తీసుకెళ్ళి యీ కాలం పధ్నాలుగు కేరట్ల వెధవల చేతులో ఎట్లా

# ANN UNCEMENT

## B. Sc. GROU TEXT BOOKS

Inorganic Chemi cy by Ch. I. Varadanam 3-50
Organic Chemist y by Ch. I. Varadanam 3-50
Botany (Seed Pla ts) by C. Venkata Rao 3-00
Morphology, Hi ology,
Gymnosperms, T onomy, Ecology
Botany (Spore l ants) by C. Venkata Rao 3-00
Algae, Fungi, Bry ohyta,
Pteridophyta.

## B. Sc. Questio s & Answers :

PROPERTIES O MATTER
by C. V. Prasada Rao 3-00
HEAT „ 3-50
SOUND „ 2-50

## B. A., B. Com., Questions & Answers :

MODERN EURC E by S. Sundaram 4-00
MONEY, BANK NG, INTERNATIONAL TRA-DE and PUBLIC FINANCE by J. Parabrahmam and A. Venkateswarlu 5-50
THEORY and PI ACTICE OF BANKING
by J. Parabrahmam 4-50
RURAL and IND STRIAL ECONOMICS
by J. Parabr hmam and A. Venkateswarlu 5-50
ECONOMIC PRO LEMS OF INDIA „ 5-50
POLITICS (The ry, Organisation, Modern Govts.) by A. Pullaiah 5-00
PUBLIC ADMIN TRATION „ 4-50
INDIAN HISTOI (Ist year Students)
by V. T. Veeramraju 3-75
„ (2nd year students) „ 3-00
„ (3rd year students) „ 3-00
GENERAL ECON MICS by C. Subrahmanyam 5-00

## PRE - PI FESSIONAL COURSES

**Texts :**

MANUAL OF PE SICS Vol. I
by T. V. Venkatachari 5-00
MANUAL OF PI SICS Vol. II „ 5-00
INORGANIC CH MISTRY
by Ch I. Varadanam 5-00
PHYSICAL CHE ISTRY „ 4-00
ORGANIC CHEM STRY „ 2-25

**RAO BR OTHERS (REGD.)**
**Educational I ublishers :: Main Road, G NTUR-1.**


యిచ్చేది చూస్తూ చూస్తూ... అందుకే మనం దగ్గరుండి యింటి దగ్గరే అన్ని వస్తువులూ చేయించాలి ... ఏమంటావ్!' అన్నారు లంకెబిందెలు దొరికిం తర్వాత ఏమేం చేయాలో కలలుగంటున్న మా అత్తగారు.

'అంతే అంతే' అన్నాను అంతకంటే ఏం చెప్పాలో తోచక.

చాలాసార్లు ఆమె కూతుళ్లు యిద్దరూ పిల్లల్తోసహా పండగలకు వచ్చినప్పుడు నగలు కొనుక్కోడానికి షాపు కెళదాం అంటే ఒద్దని పోరుపెట్టేది మా అత్తగారు...... 'కాస్త ఓపిక పట్టండె! — నాకు వృద్ధాప్యం రానే ఒచ్చేసింది – ఇక ఎంతో ఆలస్యంలేదు...అట్లా దొరకడం, ఇట్లా చేయించే సెయ్యటం... అంటూ వాళ్ళను నగలు కొనుక్కోనివ్వకుండా ఖలవంతంగా ఆపేసేవారు ... ఒక్కోసారి మనవరాళ్ళు మెళ్ళోకి మామిడి పిందెలు గొలుసులు కావాలని మారాం చేసేవారు. వాళ్ళకు అవన్నీ చేయించి పెట్టాలని ఆమె కూతుళ్ళు ఆపేక్షపడ్డా కూడా మా అత్తగారు పడనిచ్చేది కాదు ... తొందరపడి ఏదీ కొనవద్దర్రా...! అనవసరంగా డబ్బు దండుగ!... వెధవ మామిడి పిందె లేంఖర్మం! ఏకంగా మొహిరీలన్ని కాసుమాల్లా కట్టించి వేయిస్తాను. అమ్మళ్లందరికీ... కాస్త ఓపిక పట్టండి ... యింకా చిన్నపిల్ల లేగా! అంటూ సమాధాన పరిచేవారు... ఆమె కూతుళ్ళకు ఆమె చెప్పే లంకెబిందెల విషయంలో అట్టే నమ్మకంలేక పోయినా చిన్నప్పుట్నుంచీ యీ విషయం అడపాదడపా వింటూ వస్తున్నారు గాబట్టి వాళ్ళు గూడా 'ఏమో! ఏ పుట్టలో ఏ పాముందో! ఒకవేళ వాళ్ళమ్మకు నిజంగానే లంకెబిందెలు దొరికితే వాళ్ళమ్మన్నట్టు నగలుకొనే డబ్బంతా దండుగేగా!

శ్యో ళ

అని అనుకొని పిల్లలకు ఏవి చేయకుండా, వాళ్ళూ పెద్దవస్తు లేవీ చేయించుకోకుండా, మా అ గారికి దొరకబోయే లంకెబిందెల్లో మొహిరీల కోసం కాను కూర్కొ న్నారు ... కాని ఆమెకు వృ వ్యమూ రాలేదు, సొంత యి ఏర్పడలేదు—ఆమె కళ్ళెదటే అ కూతుళ్ళిద్దరికి వృద్ధాప్యం వచ్చే వళ్లు కూడా పూడిపో చూస్తూండగానే వాళ్ళకు మనవల మనవరాళ్ళూ పుట్టారు—

ఇంకామాఅత్తగారికిలంకెబిందె దొరికే సమయంరాలేదు ... ఒకో సారి మా అత్తగారు నిరాశ జెం తుండేవారు. తన ఘటం వుండగా యింకో సొంతయిల్లు కట్టిస్తావె లేదో వేలమీదా లక్షల మీద మాటలాయె ... అనుకుంటూ నిట్టూ రుస్తుండేవారు ... అప్పట్లో మేమున్న యిల్లు కొన్నయిల్లే మే కట్టింది కాదు. ఆ జ్యోతిష్య రాసిందాన్నిబట్టి కాశీ మజిలీ కథ యింటి వెనక మూడు దిక్కులకు అన్ని గజాల దూరం గోతులుతవ్వు కుంటూ వెళ్ళాలంటే యింటిచుట్టు పెద్దతోట లాంటిదేదో వుండాలి.. కనీసం ఖాళీ స్థలం అన్ని గజా తవ్వేందుకు సరిపడేట్లు యిన వుండాలి ... మేమున్న యింటిచుట్టు అవరణ రెండుగ్రౌండ్లు మాత్రమే.. అప్పటికి మా అత్తగారు బాగా ఆలోచించి అంచనా వేశారు .. తనకు అరవై ఏండ్లూ వచ్చేశాయి గనుక వృద్ధాప్యం వచ్చేసినట్లే వుండేదీ సొంతయిల్లే. కట్టించిందైతే ఏం! కొన్నదైతే ఏం! ఆ కాలంలో తాళపత్రాల్లో వ్రాసిన ఋషులకి



యీ కాలంవాళ్లుండేయిండ్లు జానా బెత్తెఅని తెలుసా ఏమన్నానా!... వాళ్ళ మోస్తరేచుట్టూఅరణ్యం వుంటే మధ్యలో ఆశ్రమం కట్టుకొని అందరూ వుంటూ రని వాళ్ళ వుద్దేశ్యం అయి వుంటుంది ... ఇంటికి పూజ గది వుంది ... ఆ గదికి తూర్పు వేపుకు ఖాళీస్థలం వుంది. ఆ పక్కనే కట్టకుండా వదిలేసిన పిట్టగోడవుంది... వాళ్లు రాసిన ప్రహరీగోడ బహుశా అదే అయివుంటుంది ... ఆలోచించే కొద్దీ లంకెబిందెలు దొరికేసమయం వచ్చేసిందనే ఆతృత ఎక్కువైంది మా అత్తగారికి...యిక ఆలస్యం అమృతం విషం...అనుకున్నది... వెంటనే నా చెవులో చెప్పింది... టేపు తీసుకొచ్చి నాడీ జోస్యులు వ్రాసిన లెక్కల ప్రకారం పూజగది దగ్గర్నుంచీ కొలుద్దాం అని ... వేరే ఎవరూ కొలవడానికి లేదాయె!...పక్క పక్క యిండ్లూ! కొలిచేప్పుడు ఎవరైనా చూస్తే ప్రమాదం ... పైగా పక్కింటావిడ అసలే రాక్షసి...ఎందుకు కొలుస్తు న్నారు! ఏమిటీ కథ! అని అడుగు తుంది...అసలు సంగతి పసికట్టిం దంటే తక్షణం ఆవిడే ఆ లంకె బిందెలు కాస్తా తవ్వించేసి తీసుకోగలదు...అదీ మా అత్తగారి భయం...రాత్రి భోజనాలయ్యాక, నేనూ ఆమె అమావాస్య చీకట్లో టార్చిలైట్ వెల్తుర్లో ఎవరూ చూడ కుండా కొలవడం మొదలెట్టాం.

మా పక్కింటివాళ్ళు పెంచేకుక్క మమ్మల్ని చూసి గోల గోలగా అర వడం మొదలెట్టింది... తక్షణం తల కాయంత రాయి తీసుకుని మా అత్త

గారు దాని నడుం విరగొట్టా ...
ఆ దెబ్బతో మళ్ళీ ఆకుక్క కి ప్పించ లేదు ... పూజగది దగ్గ ్నుంచీ తూర్పుకు కేపుతో కొ స్తూ వెళితే పదిగజాలలో మా ప్రహ గోడ వచ్చేసింది.... మిగతా పది ాలూ మా వెనక యింటివాళ్ళ భో నాల గదిలో కెలుతుంది ... యి అటు నుంచి దక్షిణానికి తవ్వాలంటే అన్నీ యిండ్లే!... యిన్ని కొ ప లు తవ్వుకొంటూ పోవడం మా ...!.., పైగా అట్లా తవ్వుతూంటే యిండ్ల వాండ్లు పూరుకుంటారా!... ...!... లాభంలేదు. ఋషులు వ్రాసి యిల్లు యిది కాదు... ఏదో బాగా నుట్టూ తోటలాంటిది వుండేదాంట్లో యిల్లు కట్టాలి. అక్కడ తవ్వా ... అందుకే వాళ్లు ఫలానా వం నులో దొరుకుతాయీ అని వ్రా ఁ లేదు చూశావా!... అంటూ ఋషుల తెలివిని మెచ్చుకున్నారు ... అత్త గారు...

అందుకే మళ్ళీ అలాంటి తాళ పత్రాలు చదివే వాళ్లుంటే ... ఆమె ఘటం వుండగా ...ంకో సొంతయిల్లు స్వయంగా ... స్తామా లేదా అనే విషయం కనుక్కోవా లని ఆమె ఆరాటపడ్డం మొద లెట్టారు... ఎవరో నాడి జ్యోతిష్యు డున్నాడంటే విచారించారు ... ఆ జ్యోతిష్యుడు తాళపత్రాలు చదివి చదివి మతి చెడి పిచ్చిపట్టి ...ాల మీద పోయాట్ట ... యింకొక డెవడో వున్నాడంటే అక్కడ విచా రించారు ... అతను సిగరెట్లు కాలుస్తూ చదువుతాట్ట ... ... అప్రాచ్యుడు! వాడేం చదువుతాడు ఒద్దన్నారు మా అత్తగారు ... మరొక ఆచారవంతు డెవడో చదువుతాడని తెలిసి అక్కడికి వెళ్ళారు మా అత్త గారు ... తీరా వెళితే మా అత్త గారి జాతకం అతనిదగ్గిర లేదట... "యింత పెద్దయోగ జాతకాలువుండా లంటేఆచదివేవాడికి తగిన యోగ్యత వుండాలి ... లేకపోతే కనిపించవు... అది శాపం అట... ఆ చదివేవాడు ఆచారంగా చదివినా గంపెడు పిల్లలూ, వాడు ఒట్టి దరిద్రుడు...వాడి దగ్గర నా జాతకం వుండదని చూడగానే అను కున్నా ... యింతకీ ప్రాప్తం ఎప్పుడో అప్పుడే ... వేళ రావాలి" — అంటూ నిస్పృహతో కూడిన నిట్టూర్పు విడిచింది మా అత్తగారు.




# నీవు సైనికుడవు కూడ

## సవాలును ఎదుర్కొనుటకు నీవు ఏమి చేయుచున్నావు?

DA-68/71

ఆరోజు మధ్యాన్నం భోజనా
నస్తూ మాకొక శుభవార్త తెచ్చా
మావారు... మా యింటికి నాల
మైళ్ళ దూరంలో ఒక అందమై
మామిడితోట అమ్మకానికి వచ్చి
దనీ, అంత మంచి తోట చు
ట్టుప్రక్కల ఎక్కడా లేదనీ, కొం
మనుకున్నాననీ, ఆ తోటలో
ఓ చిన్నయిల్లుకట్టించుకుని, హాయి
పల్లెటూరి వాతావరణంలో వున్న
వుండిపోవచ్చని చెప్పారు — నా
నిజంగానే చాలా ఆశ్చర్యం
గింది... మావారికి మా అత్త
లంకెబిందెల సంగతి తెలీదు
వారు తోట కొనడానికి తీర్మా
చడంతో మా అత్తగారు చెప్పిన
నిజంగానే జరిగే సూచనలు
పిస్తున్నాయని పించింది—

వెంటనే మా అత్తగారితో చె
కాను... తోట కొని యిల్లు కట్టు
పోతున్నాం అని ... యిక ఆమె
ఆనందం చెప్పశక్యం కాదు! ...

'అంతేనే! దేనికైనా ఆవేశ
రావాలి'... అన్నారు...

తోటకొన్న వెంటనే మా అత్త
గారూ నేనూ చూట్టానికి వెళ్ళాం.
పదిహేనెకరాల తోట. చుట్టూ
తాటిచెట్లు ప్రహారీగోడ పెట్టినట్లు
న్నాయి వరసనా. తోటంతా ఎక్కు
వగా మామిడిచెట్లూ, బత్తాయిచెట్లూ
నిమ్మచెట్లూ వున్నాయి... బాటలకు
రెండువేపులా కొబ్బరిచెట్లున్నాయి.
కొంతభాగంలో వరిపైరూ, మిరప
మొక్కా వంగమొక్కా కూర
మొక్కలూ కూడా వున్నాయి ...
పెద్ద పెద్ద బావులు రెండున్నాయి.
వాటికిపంపుసెట్లు కూడా వున్నాయి.
మేం వెళ్ళేప్పటికి మిరపమళ్ళకూ
వరిపైరుకూ నీరు పారుతోంది. కళ
కళ లాడుతున్న ఆ తోటచూసి మా
అత్తగారు నేను ఎంత అందంగా
వుందో అనుకుంటూ మురిసి
పోయాం...

'ఇక్కడ యిల్లు కట్టుకుని
వుండడం అనేది నిజంగా ఒక గొప్ప
అదృష్టం అనుకోవాలి' అన్నాను
ప్రశాంతంగా వున్న ఆ వాతావర
ణాన్ని చూసి తన్మయత చెందిన
నేను.

'అవునే! లక్ష్మీదేవి నివసించే
చోటు... అందులోనూ ఒక లక్ష్మి
గాదు... ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి,
ఫల లక్ష్మి. ఇక మనం వచ్చా
మంటే పశు లక్ష్మి కూడా వస్తుంది.
గృహలక్ష్మివి నీవున్నావు... యిట్లా
అమిరిన చోట్నే లక్ష్మీదేవి లభ్యం
అయ్యేది! ... ఋషులు ఆనాడు


# PHARMAN LABORATORIES

**VIJAYAWADA—4.**

**Pharman**

***Manufacturers of***

**Pharmenicol**
(Chloramphenicol Capsules 250 mg)

**Pharmacyclin**
(Tetracycline Hydrochloride Capsules 250 mg)

**Phenistrep**
(Chloramphenicol and Dihy-Drostreptomycin Capsules)

**Ferrocaps**
(Hematinic Capsules)

**Styptocaps**
(Hemostyptic Capsules)

**Bio-Plexules**
(High potency Vitamin B Complex with Vitamin C)

**Bivicaps**
(Vitamin B Complex With Vitamin C)

**Bio-Minvits**
(High potency multivitamins)

**Neurocaps**
(Vitamin B1, B6, and B12 Capsules)

**A. E. Caps**
(Vitamin A and E Capsules)

వూరికే తెలీక వ్రాశా రనుకున్నా
నాడీ గ్రంథాల్లో! ... వేలకి
పోసి అద్దమైన వాళ్ళూ కట్టిం
కొంపలు కొన్నంతమాత్రాన, మ
కట్టించిన యిల్లవుతుందా! ...దిని
వాటి కొస్తుందా! తెలీకదుగుతా!
అన్నారు ఆరోజువరకూ మేం వు
పాత యింటిని మెచ్చుకుం
వచ్చిన మా అత్తగారు ...

"ఇంటిమా టెట్లా వున్నా, తీ
చాలా అందంగా వుంది
ఇలాంటి ప్రశాంత వాతావర
కావాలనే నే నెప్పుడూ కోరుక
దాన్ని ... ఇంతకాలానికి
కింది ... ఇలాంటిచోట
చిన్న పూరిల్లు వేసుకున్నా కూ
హాయిగా వుండచ్చు" ... అన్నా
చల్లటి మామిడిచెట్టు నీడన కూర
బోతూ ... ...

"లే లే లె" అంటూ చటుకు
నా చెయ్యి పట్టుకుని అవతల
లాగేశారు మా అత్తగారు ... అ
పోయాను ... ఏమైందని అడిగా
ఎందుకలా లాగేసిందో అర్థంగా
అటూ యిటూ చూసి నా చెవి
రికి వచ్చి చెప్పింది ... "నా జ
కంలో రాసినట్టు లంకె బిం
కోసం తవ్వుకుంటూ పోవా
దోవ ఒకవేళ యిదే అయితే!
చూడూ! ..." అంటూ మా మి
చెట్టుకిందవున్న చిన్న చీమల
చూపించింది ...

"అది ఒట్టి చీమల పుట్ట" .
అన్నాను ...

"అది పాముల కోసమే గదే. పి
దానా! ..." అన్నది మా అత్తగ
నా చాదస్తానికి నవ్వుతూ
తోటంతా మామిడి చెట్లే ...
మామిడి చెట్టు కిందా అలా
పుట్టలు చాలా కనిపించాయి
మా అత్తగారి జాతకంలో చెపి
మామిడిచెట్టు, దాని కింద వ



తోటలో ఎక్కడున్నాయో అర్థం కాలేదు.

"అర్థం కావడానికేముందే! ముందు అబ్బాయి యింటికి పునాదులు తీయించడం మొదలెడితే పూజగది ఎక్కడో తెలిసి పోతుంది ... యిక మిగతా అంతా దానంతటదే తెలుస్తుందాయె ... అదుగో! అటు చూడూ! ... అంటూ మాకు దగ్గర్లో వున్న పడి పోయిన పాత ప్రహరీగోడ చూపిం చారు మా అత్తగారు ... చుట్టూ తాటి చెట్లున్నాయి ... మధ్యలో కాస్త మేరకు ఆ గోడ ఎందుకు కట్టి వదిలేశారో అర్థం గాలేదు ... ఆ గోడ మా అత్తగారి దృష్టిని ఆక ర్షించింది ... ఆమె జాతకంలో వ్రాసిన ప్రహరీగోడ అదే అయి వుంటుందని ఆమె అనుకున్నారని గ్రహించాను ...

ఒక శుభ ముహూర్తాన తోటలో యిల్లు కట్టడానికి పునాదులు తవ్వడం మొదలెట్టారు ... ఇంజ నీరుకు ఎవరూ చెప్పకుండానే మా అత్తగారి జాతకంలో చెప్పిన లెక్కల ప్రకారం ప్రహరీగోడ వైపుకు త్రవ్వడానికి సరిపోయే ట్లుండే చోటనే గాలీ, వెల్తురూ బాగా వస్తుందనీ, అక్కడే పునా దులు తీయమనీ చెప్పాడు యింజ నీరు ...

"చెప్పకేం జేస్తాడే! ... అసలు వాడెవడు చెప్పడానికి! ఏనాడో ఋషులే చెప్పేశారాయె! ... వీడు కేవలం నిమిత్త మాత్రుడు ... ... ఆ ఋషులే వీడిచేత అట్లా పలికిస్తు న్నారు ... అంతే!" అంటూ తేలిగ్గా చప్పరించారు.

పునాదులు తీసే చోటు ఎర్రటి ఎండలో గొడుగు వేసుకుని నిల బడేది మా అత్తగారు ... "నీ కెందు కమ్మా శ్రమ! కాంట్రాక్టు యిచ్చాం. పైన చూట్టానికి ఒక సూపర్‌వైజర్‌ని పెట్టాను. ఇంకా నువ్వెందుకు ఎండలో అనవసరంగా" అని వాళ్ళ

బ్బాయి అంటున్నా కూడా "పూజ గది పునాదులు తీసేదాకా కాస్త చూస్తాలేరా!... నాకుమాత్రం పనే ముంది!...' అనేవారు మా అత్తగారు... ఆమ ఎందుకట్లా కాపలా వున్నారో నాకు తెలుసు... యింటి పునాదులు చూట్టానికి కాదు ... లంకబిందెల్లో పొరపాటున పూజా గృహం పునాదుల్లో ఎక్కడైనా ఒకటి దిగడిపోయిందేమో అని ఆమె అనుమానం ... పైగా లంకె బిందెలు ఒకచోట వుండవట ... అర్ధరాత్రుల్లు భూమిలో తిరుగుతుంటాయట... అవి తిరిగేటప్పుడు రకరకాల శబ్దాలు వినిపిస్తాయట ... ఘల్లు ఘల్లు మంటూ ఒకసారీ, మూలుగుతున్నట్లు యింకోసారీ యింకా ఎన్నోవిధాలైన శబ్దాలు వినిపిస్తుంటాయట... అందుకే ఫలానా వాళ్ల యింట్లో లక్షలకు లక్షలు మూలుగుతున్నాయి అనే సామెత వచ్చిందని కూడా మా అత్తగారు విశదీకరించారు ... లంకెబిందెలకు సంబంధించినంతవరకూ అన్ని వివరాలూ ఆమె ఏనాడో తెలుసుకుని మనసులో పదిలం చేసుకున్నారు...


తోటలో యిల్లు క్రింది భాగం తయారవుతూనే యింట్లో చేరిపోవాలి, మళ్ళీ మూఢమి వస్తుందని మా అత్తగారు ఆదుర్దా పడడంవల్ల కట్టడం పని త్వరగా కానివ్వడం మొదలెట్టారు.

ఆరోజు ఆదివారం. పనివాళ్ళు రారుగదా, తోటకు వెళ్ళక్కర్లేదు గదా అని కాస్త తాపీగానే మడి కట్టుకున్నారు మా అత్తగారు ... వాళ్ళబ్బాయి హడావిడిగా తోటకు బయల్దేరుతూంటే "యీ రోజేంపని వుందిరా ...' అని అడిగారు...

"బావి తవ్వడానికీ, కొత్త పంపు సెట్టు పెట్టడానికి మార్కు చేయించాలి. ఇంటికి ముందు నీళ్ళు ళ్ళంగదా!...' అన్నారు వాళ్ళబ్బాయి ...

"ఇంకా భావులెందుకురా!... న్నాయిగా రెండు భావులు క్షేపంగా!... అన్నారు మా అత్తగారు.

"ఆ రెండు భావుల నీళ్ళూ తోటకూ వరిపైరుకూ సరిపోతాయి. పైగా నీళ్ళు మడ్డిగా వున్నాయి. ఆ భావులు బాగా లేవు... యింటికి దగ్గరగా వుండేట్టు ఒక బావి తీయాలి—దానికే మంచినీళ్లు పడే



చోటు. ఒకటి చూశాడు యింజ నీరు...'అన్నారు వాళ్ళబా యు...

'ఎక్కడా!...' అన్నా మా అత్తగారు కాస్త ఖంగారు ః పటూ.

'ఇంటికి కాస్త దూరంల చిన్న ప్రహరీ గోడలేదూ! .... దాని పక్క నే' అన్నారు వారు.

మా అత్తగారి గుండె అ పోయినంత పనయి ది... 'టట్. క్కడ తీయడానికి వీల్లేదు' అ న్న రు మా అత్తగారు.

మా వారు ఎంతో నచ్చ చెప్ప డానికి ప్రయత్నించారు.

'నే వృ లక్ష చె అ ప్రాంతాల్లో తవ్వడానికి వీ ఎ... ఆ మూల దేవత లున్నారు' అనే శారు మా అత్తగారు ... ఏ బలో యింకేవైపు తీసినా యింటికి నీరు సప్లయి కావడం కష్టం, ంచి నీరూ పడదు, ఖర్చు యి డవు తుందని గోలెత్తాడు యింజనీ .

వృథాగా అంత డబ్బు దు ంగా అవుతుందే అని మా వారు బాధ పడ్డారు.

'అయితే అయిందిలేరా ... దానికి లక్షరెట్లు వస్తుందిలే ... అంటూ భావగర్భితంగా వైపు చూసి నవ్వారు మా వారి ప్రశ్నకు నికి మా అత్తగారు...

'సరే నీ యిష్టం'... అంటూ ఆమెకే వదిలేశారు భావి తవ్వే విషయం మావారు... ఆమె చెప్పిన ప్రకారం యింటికి దూరంగా యింకోమూల భావి తవ్వడం మొద లెట్టారు. రెండు నెలల్లోనే యింటి క్రింది భాగం కట్టడం పూర్తయింది. సిమెంట్ పని మొదలెట్టారు ... రోజూ భోంచేశాక తాపీగా వెళ్ళి కట్టడం పనిచూసి వస్తున్నారు మా అత్తగారు—

ఒక రోజు ఆమె భోంచేసి చెయి కడుక్కుంటూ వుండగా ఎవరో తోటపనివాళ్ళు వచ్చారని చెప్పాడు. వంటవాడు ...

'ఎవర్రా మీరు!... ఏవూరు మీది' !— అంటూ కలకండ పెళ్ళ నోట్లో వేసుకుని బయటికి వస్తూన్న మా అత్తగారు అడిగారు కొత్తగా వచ్చిన పనివాళ్ళను ... వెంటనే ఆ వచ్చినో పనివాడు భోరున ఏడుస్తూ 'నీ కాళ్ మొక్కతా. నీబాన్చలం...' అంటూ మా అత్తగారి కాళ్ళముందు సాష్టాంగ పడ్డాడు. మా అత్తగారి ముఖం ఆయిదు వందల కి లో వాట్స్ బల్బులా వెలిగి పోయింది ... నావైపు చూసి తలపంకించారు తెలిసిందా! అన్నట్లు... ఒక్కొక్కప్పుడు ఆమె చూసే చూపులూ, చేసే సంజ్ఞలూ నిజంగానే నాకేమీ అర్థంగాక పోయినా, ఆమె యాక్షన్‌కు వెంటనే ఓ రియాక్షన్‌యిచ్చేస్తుంటాను ఎందుకైనా మంచిదని...

'ఇక లే ... లే ... ఏ వూరు మీది...!' అని అడిగారు మా అత్తగారు.

వాడు లేవకుండా బోర్లావడుకునే 'నల్ గొండా తట్టు, మున్గాలా తల్లీ తెలంగాణా ఓళ్ళం' అన్నాడు. మా అత్తగారు నవ్వుతూ మరొకసారి నావైపు చూసి అర్థం అయిందా!– అన్నట్లు తల వూపారు. తెలంగాణా అనంగానే నాకుచప్పున అర్థమైంది... దాంతో కాస్త గట్టిగానె రియాక్షన్ యిచ్చేశాను అర్థమైందని.

'సరే యికలే... ...' అన్నారు మా అత్తగారు వాడు ఎంతకీ లేవకపోతే.

కండ్లు తుడుచుకుంటూ లేచి నిలబడ్డాడు, చేతులు కట్టుకుని... మాసినగడ్డం, చింపిరి జుట్టు, పది రోజులు లంకణాలు చేసినట్లు కండ్లులోతుకు పీక్కుపోయి నీరసంగా నిలబడలేని స్థితిలో వున్నాడు. వాడిపక్కనె యిరవైఏండ్ల ఆడది కూడా వుంటం చూసి 'అదెవత్తెరా! ... నీ కూతురా!' అని అడిగారు మా అత్తగారు.




అందరూ భారతీయులే
అందరూ ఒక్కటే అని భావించి
ఆలోచించండి, మాట్లాడండి,
పని చేయండి.
DA-88/72

వాడు కొస్త సిగ్గుపడుత 'లేదమ్మా నా పెళ్ళామ్—రెండోద మొదటిదాని చెల్లెలు'

"అయితే మొదటిది బ్రతి వుందా!" అని అడిగారు వాడివై అనుమానంగా చూస్తూ.

"ఆ వుందమ్మా ... ఒట్టి రో ష్టిది ... అయిదుగురు పిల్లలు...కా పులో కళ్లు బోయినయ్ ...కబో పిల్లల్నెట్ట జూసుకుంటది! దాని ఎనకల ఎవరూ లేరు యిది తప్ప యిది మాత్రం యాడబోద్ది మాకాడే వుండమన్నం."

"ఉంది గదా అని దాన్ని సుఖ ఉద్ధరించావ్!... అంతేనా ఎం కురా యీ అబద్ధాలూ దొం వెధవ!... వయసు పిల్ల యింట్ల తిరుగుతూంటే పుల పులా మనిపిం ఆ కళ్ళు లేని దాని కళ్లల్లో యిం కారం గొట్టి, దీన్ని కట్టుకుని కులు తున్నానను... పెద్దదానికి కళ్లు లె పోతే కాపరం జేయడా కేమొచ్చిందిరా తెగులు నీకు తెలీకడుగుతా!... అని మా అత్తగా వాణ్ణి అడుగుతూంటే వాడి పక నున్న చిన్న పెళ్ళాం ముఖం పక్క తిప్పుకుని ముసి ముసి నవ్వు నవ్వడం మొదలెట్టింది... వాడి కె జెప్పాలో తెలీక నేల చూపు చూస్తూ నెత్తి గోక్కోడం మొ లెట్టాడు... వాడి చిన్న పెళ్ళాని కొరకొరా చూస్తూ "బాగా నేవుం యింతకీ మీరీ వూరు ఎం కొచ్చారూ!—" అని అడిగా మా అత్తగారు. "కూటికోసం తల్లీ మాకుండే చిలకభూమి వానలే యీ ఏడు ఏం బండలా... పట్ను బోతే పన్లు దొరుకుతయన్నారు. పిల్లోళ్లు మేము పన్లులు బళ్ళేక...

"అయితే టిక్కెట్టుకొని అం దూరాన్నుంచి రావడానికి మీకు డబ్బెక్కడిదిరా!... అనిఅడిగా



వచ్చినప్పట్నుంచీ సందేహిస్తూనే వున్న మా అత్తగారు ...

వాడు మళ్ళీ నేల చూపుల చూస్తూ గొణిగాడు...

"టిక్కెట్టు ఏడ గొంటాం!.. అట్టనే యిట్టబడీ అట్టబడి రైల్‌గాడి పట్టుకొనొచ్చినం ... యింటికాడి బయిలెల్లి పద్దినాలయింది... నడుం గలా పట్టుబడితే ఒక్కడు తన్నిండు" అంటూ వాతలు తేలిన వీపు చూపించాడు...

"ఆ! అట్లా జెప్పు ... మీ మొఖాలు చూస్తేనే తెలిసింది ... అది సరేగానీ అయితే మాయింటికె వెతుక్కుంటూ ఎట్లా వచ్చారూ!.." అంటూ సోది చెప్పేదాన్ని అడిగే ప్రశ్న అడిగి నా వైపు తమాషాగా చూసి నవ్వారు...

"మా కాళ్ళిడికి యీడ్చుకొచ్చినయ్ ... ఒచ్చాం. నీ కాల్ మొక్కుతా నీ బాన్చలం... ఏవన్నా నియ్యమ్మా..." అంటూ మళ్ళీ వాడు బోర్లా పడ్డాడు... ఈసారి కూడా వాడి చిన్న పెళ్ళాం బోర్లా పడబోగా తనకేం సంబంధం లేనట్టు యిల్లూ, యింటి చుట్టూ వున్న తోటా చూస్తూ నిలబడ్డది. దాని నిర్లక్ష్యానికి మా అత్తగారికి ఒళ్ళుమండింది. "సరేగానీ!... నీ పేరేంటే చిలకా!" అన్నారు. ఎనకవేపు పిలకలా వేళ్ళాడుతూన్న తన గోచీ సర్దుకుంటూ అది బుగ్గలు సొట్టలు పడేట్టు నవ్వుతూ "పిచ్చి" అన్నది.

"నీ పేర్రా!" అని అడిగారు యింకా నేలమీద బోర్లా పడుకుని వున్న దాని మొగుణ్ణి."

"పిచ్చిరెడ్డి!" అన్నాడు లేవకుండానే.

"సారిపోయింది పొండి!... మీ యిద్దరిదీ ఒకే పేరా!... అయితే ఎవరికన్నా బెణుకులు, కల్ల వాపులూ

వస్తే మీ యిద్దరిచేతా మంత్రం వేయించొచ్చన్నమాట... రేయ్! ఇక నీ దణ్ణాలు చాలుగాని లేచి నిలబడు... ఏం పని చేస్తా!" అని అడిగారు మా అత్తగారు.

"నీ కాల్ మొక్కతా ఏచ్చినా మంచిగా జేస్తా" అన్నాడు పిచ్చిరెడ్డి.

"పునాదులు తవ్వుతావా!" అని అడిగారు.

"ఓ! లెస్సగ దవ్వుతా. మా వూరుకాడ ఓ మారాజు ఇల్లు గట్టించిండు... ఆడ పునాది నేనే తవ్విన. ఒకనాడు తవ్వుతావుంటే గ పారకు కంగ్‌మంటు తగిలింది... ఏంటుని సూస్తే బిందె!... దాంట్లో రూపాయిలూ, మోరీలు, ఇంకా ఏంటేంటో దొరికినయి." అని వాడు చెప్తూంటే మా అత్తగారి సంతోషం వర్ణనాతీతం!.. ఆమె వాడు చెప్పే ప్రతి అక్షరం అతి శ్రద్ధగా విని, తృప్తిగా నిట్టూర్పు విడిచి నావైపు చూశారు "విన్నావా" అన్నట్లు... "దేనికైనా వేళరావాలి... సమయంవస్తే అన్నీ వాటంతటవే వచ్చేస్తాయి" అన్నారు...

ఆరోజే పిచ్చిరెడ్డినీ, పిచ్చినీ పనిలో ప్రవేశపెట్టారు పాత పనివాళ్ళను పంపించేసి... పిచ్చి ఇంట్లో అంట్లు తోమి ఇల్లు శుభ్రం చేసి బట్టలుతికి ఆరేయాలనీ, బియ్యంలో రాళ్ళేరాలనీ యింకా మిగతా ఇంట్లో దానికేం పన్లుంటాయో అన్నీ చెప్పారు.. అన్నిటికీ పిచ్చిరెడ్డి "అట్టనే, అట్టనే" అంటం మొదలెట్టాడు... పిచ్చి వాళ్ళిద్దర్నీ గుడ్లప్పజెప్పి చూస్తూ నిలబడ్డది... మా అత్తగారు చెప్పే పన్లన్నీ తనకి కాదన్నట్టు... దాని వాలకం చూసి మరి కాస్త ఒళ్ళు మండింది మా అత్తగారికి ...

"ఏమిట్రా! అట్టనే అట్టనే నీ తలకాయ అట్టనే! ... నే చెప్పే చాకిరీ అంతా అది చేస్తుందా లేక నువ్వు చేస్తావా! ..." అని అడిగారు ... పిచ్చిరెడ్డి వెలవెలబోతూ "అదే చేస్తది పెద్దమ్మా! ..." అన్నాడు చేతులు నులుపుకుంటూ... మా అత్తగారు వాణ్ణి డబాయించడం వాడు భయపడడం చూసి పిచ్చి మూతికి చెంగడ్డం వుంచుకొని నవ్వుతూ నిలబడ్డది ... అది మాటకు ముందు నవ్వడంచూసి మా అత్తగారికి మరి కాస్త అరికాలిమంట ఎక్కువైంది. కాని పిచ్చిరెడ్డి ముఖం చూసి వూరుకున్నారు ...

పిచ్చి, పిచ్చిరెడ్డి పనిలో ప్రవేశించి నాలుగు రోజులైంది. మొదటి రోజు పిచ్చిచేత పిచ్చిరెడ్డి అన్ని పనులూ దగ్గరుండి ఒక్కొక్కటే చెప్పి తనే చేస్తూ దానిచేత చేయించాననిపించాడు మా అత్తగారికోసం—మర్నాట్నుంచీ పిచ్చి చెంబులూ, తప్పేలాలూ ఎత్తెత్తి పడేయడం శబ్దం ఎక్కువగా వినిపించడం మొదలెట్టింది మా అత్తగారికి.

"ఏమేవ్! తప్పేలాలు చిల్లులు పడేట్టు పడేస్తున్నావ్! ... ఒళ్ళు దగ్గర పెట్టుకొని పని చెయ్!!" అంటూ మా అత్తగారు పిచ్చిని వంటింట్లోంచే కేకలేశారు—వెంటనే వెనక గుడిసెలో చద్దన్నంతింటున్న పిచ్చిరెడ్డి పరుగెత్తుకొచ్చి పిచ్చి చేతుల్లోగిన్నెలన్నిభద్రంగా తీసుకుని మా అత్తగారు చూడకుండా గబగబా శుభ్రంగా తోమిపెట్టేశాడు... తళతళ లాడుతూ మెరిసిపోతున్న గిన్నెలూ తప్పేలాలూ పిచ్చి లోపలికి తెచ్చింది. చూసి "ఇవన్నీ నువ్వే తోమేవంటే!" అని అడిగారు మా అత్తగారు సూదుల్లాంటి చూపుల్తో దాన్ని గుచ్చుతూ.

వెంటనే పిచ్చి బుగ్గలు సొట్టలు పడేట్టు నవ్వింది... దాని నవ్వంటే నాకెంత యిష్టమో మా అత్తగారికి అంత ఒళ్ళుమంట.. ప్రతిమాటకూ అది నవ్వుతుంది... నేను కావాలని దాన్ని నవ్వించేదాన్ని.. పిచ్చి నవ్వేప్పుడు దాని బుగ్గలు సొట్టలు పట్టం చూడాలనిపించేది.. అనిద్ర పోవడం మొదలెడితే దాన్ని లేపడం బ్రహ్మతరం కాదు... ఎప్పుడు చూసినానిద్రపోయ్యే దాన్ని పిచ్చిరెడ్డి బ్రతిమాలి లేపి మా అత్తగారు చూడకుండా అన్నం ముద్దలు కలిపి దానినోటి కందించేవాడు... అది నిద్ర మత్తులోనే విసుక్కుంటూ అన్నంతిని మళ్ళీ పడుకుని నిద్రపోయేది... చిన్న పిల్లకంటే అన్యాయంగా ఏడిపించేది పిచ్చిరెడ్డిని... పిచ్చిరెడ్డి చీకటితోలేచి అంట్లన్నీ తోమి కళ్ళాపిచల్లి గొడ్లపని చూసి, తర్వాత పిచ్చిని నిద్రలేపేవాడు... అది ఒక్కపని చేయకపోగా దాని పన్లన్నీ వాడు చేస్తూంటే "అదుగో పెద్దమ్మొచ్చె!... యిదుగో పెద్దమ్మొచ్చె!... అంటూ వాణ్ణి భయపెట్టి వాడు వులిక్కిపడితే విరగబడి నవ్వుతూండేది... మేడమీది నుంచి నేను చూస్తున్నానని తెలీక ఒకసారి పిచ్చి జామ చెట్టు ఎక్కికూర్చుంది..

జామకాయలు కోసి ఒ క్కొక్కటే అంట్లు తోముతున్న చ్చి రెడ్డి బట్టతలమీదికి విసుర్తూ ణ్ణి ఏడిపించడం మొదలెట్టిందిం..."ఓ రా సి కాల్ మొక్కుతా... పెద్ద మ్మ స్తది.." అంటూ దాన్ని బ్రతివ లు కోడం మొదలెట్టాడు... అది యి కా పైకొమ్మకెళ్ళి కూర్చుని వాణ్ని ంరి కాస్త ఏడిపించడం మొదలెట్టిం ... మా అత్తగారు రానే వచ్చా రు పెరటివేపుకి ... ఆమెను చూస్త నే పిచ్చి ఒక్కసారి అంతెత్తున చీ కిందికి దూకింది... పిచ్చిరెడ్డి గు వె ఒక్కక్షణం ఆగిపోయింది ... పి చ్చి కింద పడ్డ జామకాయలన్నీ ఉ కుని గుడిసెలోకి పరిగెత్తింది ... మా అత్తగారికి మిన్నుముట్టే క కోపం వచ్చింది — తక్షణం వా ళ్ల ద్దర్నీ పంపించే సెయ్యా లన న్నారు... కాని తెలంగాణావాళ్లు లంకెబిందెలకూ వున్న లంకె ఆ సోటికికూడా లంకె వేసేసింది...

"పొగరుమోతు గాడిద! అం దుకు పనిచెయ్యదూ? అస దానిపని నువ్వు చెయ్యడం ఏమి అది మగరాయుడులాగా చెట్టెక్కి కూర్చోడం ఏమిటీ! ..." అంటు పిచ్చిరెడ్డిని నిలదీశారు మా అ గారు...

వాడు వణికిపోతూ "పో పెద్దమ్మా... రెండోపెళ్ళి ... ఎరక పోయి... బుద్ధి గడ్డితిని చేసుకున్నా ఏదో చిన్నపిల్ల..."

"అదుగో! ఆ కూతే కుయ్యొద్దు చిన్నపిల్లేమిటి చిన్నపిల్ల! మొగ డుతో కాపరం చేయడంలా! అవ్వ నీకు చిన్నపిల్లే కావాలిగనక చేస



కున్నావ్... మాకెందుకురా! మాకు పనిమనిషి కావాలె... వూరికే దాన్ని వైన కేసుకొచ్చి దానిపనంతా నువ్వు చేశావంటే మాత్రం యిక నేనూరు కోను... ఏదీ! దాన్ని బయటికి రమ్మను ... పొద్దుట్నుంచీ యిల్లు చిమ్మలేదు ... నిక్షేపంలా పనిచేసే వాళ్లను పంపించేసి మిమ్మల్ని పెట్టాను... బాగానే వుంది వ.స... ముందు పిలు దాన్ని బయిటికి .." అంటూ మొండికెత్తారు మా అత్త గారు ... పాపం పిచ్చిరెడ్డికి ముందుకు పోతే నుయ్యి, వెనక్కి పోతే గొయ్యి... చేసేదిలేక గుడిసె లోకెళ్ళిపిచ్చిని చెయ్యిపట్టుకునిబయ టికి లాక్కొచ్చి చీపురు తీసుకొచ్చి దాని చేతికిచ్చాడు—

"నడుం నొప్పి" అంటూ ఏడుపు మొదలెట్టింది పిచ్చి.

"ఇంకోసారి చెట్టెక్కి దూకు" అంటూ మా అత్తగారు వెక్కి రించారు దాన్ని ...పిచ్చి ఫక్కున నవ్వింది మా అత్తగారు వెక్కి రించడం చూసి ... దాని నవ్వు మా అత్తగారికి 'ఎలర్జీ' ... ఇక నిప్పు తొక్కిన కోతికిమల్లే దానిమీద విందులేయడం మొదలెట్టారు మా అత్తగారు. అది మాటకు ముందు నవ్వుతోందని, "ఎందుకూ అంత చెటు నవ్వు! ఇక నవ్వా వంటే మక్కెలిరగదంతా" అంటూ దాని చేతులో వున్న చీపురు తీసు కుని రెండు తగిలించాడు పిచ్చి రెడ్డి ఒళ్లు తెలీని కోపంతో.

పిచ్చి అఘాయిత్యంగా గోడు గోడున ఏడుస్తూ నేలమీద కూల బడ్డది ... "యీ పెద్దమ్మ పేనాలు కొరుకుద్ది... యీడ యింత చాకిరీ చేత్తాసిక నేనెం జమదీసినా పస

రాన్నా! ... ఇట్టయితే నన్నూ కి తోలు ... గింత గింత కూడు క తరు ... సల్లబోయమంటె లేం టరు ... నిన్నంతా ఏరుజంగాయి తింటుంటి" అంటూ రాగా తీయడం మొదలెట్టింది.

"ఓసేవ్! మొగుడిచేత చా చేయించుకోడానికి అలవా పడ్డావ్!... నువ్వింక పనేంజేస్తా. కాళ్లు నిగడదీసి పడుకుని నీ బోతూ అడ్డమైన చాకిరీ అ వెంగళప్ప చేత చేయిస్తున్నావ్ వాడొక చచ్చు పెద్దమ్మ... 'ఏం యీపనీ' అంటూ రోజూ రెం తగల్నిచ్చే వాడైతే నువ్వీగతిపడ వాంటు!.. అదిలించేవాళ్ళు లే నీ ఒళ్ళు యిట్టా బలిసి పోయింది. అంతే-" అంటూమా అత్తగారుదా తిడుతూంటే అంత ఏడుపులో ఆమెనుచూసి నవ్వడం మొదలెట్టి పిచ్చి...

"ఆసి దొంగ భడవా!... బొల్లి ఏడుపు లేడ్చి నా కళ్ళుగప్ప అని చూస్తున్నావా! పదముం చీపురు తీసుకుని చిమ్ము ఇల్లం. ఇక నీకు వాడు లాభంలేదు - తిక్క నే వదిలిస్తా.." అంటూ మా అత్తగారు పక్కనేవున్నపాతగొడ్డు తీసుకుని పిచ్చి వెంటబడ్డారు...

"అబ్బబ్బ! యీపెద్దమ్మ ఫేనా కొరుకుద్ది... యిట్టయితే నీ సీ వుండను... నన్ను పెదరాంసా యి.టికి తోలు ..." అంటూ ఏ వుతో కూడిన సణుగుడుతో, కాళ్ళీడ్చుకుంటూ, కండ్లు తుడు కొంటూ, చీపురు తీసుకుని చిః డావికి బయల్దేరింది పిచ్చి.

మేడమీద చిమ్ముతూం దాన్ని మా అత్తగారు వినకుం అడిగాను "ఒళ్ళొంచి పని చేయ నేర్చుకోరాదా! మొగుడి చే అంట్లు తోమిస్తే ఏం బాగు టుందీ! ... నేను కూడా యిం పన్లన్నీ చేస్తుంటాను చూడూ!" అంటూ దాన్ని మాటల్లోకి దింపాను దానిచేత మాట్లాడించి వినాలని... నడుంమీద ఒక చెయ్యి వుంచుకుని చిమ్ముతున్న పిచ్చి, నా మాటలకు లేచి నిలబడి "నీకేమ్మా! నీ దారేదు ... ఏనిగంత అత్తుండె! ... కొండంత మొగు డుండె! ... నువు గీసిన గిరి దాటడు...నీకు రోజు పూలు దెచ్చి స్తడు ... నిన్ను బాగా సూసు కుంటడు ... యింక నె నెన్నడన్న మల్లెపూలు ముడుసుకుంటే మా మామ నన్ను ఏష్యకాంతవని తిట్టె! యింక ఏడుస్త బడుకుంటే బతిం లాడి బువ్వపెట్టె!... బువ్వ తింటూ వుంటే ఎప్పుడూ తింటది, పని చేయదు అని పెద్దమ్మ తిట్టె! ఏమన్నంటే మామ కొట్టె యిసొంటి అన్నాయం కత్తిమీద సాము బతుక్కంటే, సప్పుడు గాకుండ సావడం మేలు" అని కండ్లు తుడుచుకుంది పిచ్చి ... దాని అమాయకత్వానికి జాలి కలి గింది ... పెద్దమ్మగారు మంచిదనీ, పెద్దవాళ్ళు ఏదో అట్లా కేక లేస్తుంటారు పట్టించుకో కూడదనీ, చేతనైనంతవరకూ ఒళ్ళొంచి పని చేస్తుండమనీ దానికి సలహా చెప్పి, నా పాత సిల్కు చీరా రవికే తెచ్చి దానికిచ్చాను- అంతవరకూ ఏడుపు ముఖంతోవున్న పిచ్చి సిల్కు చీర చూడగానే ఒక్కసారి పళ్ళన్నీ యికి లించి బుగ్గలు సొట్టలు పడేట్టు నవ్వింది-

మంచిరోజుచూసి కొత్తయింట్లో అర్థరాత్రి పన్నెండుగంటల ముహూ ర్తానికి గృహప్రవేశం చేశాం ... పిచ్చి రెడ్డి ముందుగా ఆవునూ దూడనూ లోపలికి తోలుకెళ్తే వెనకాలే మేమూ ప్రవేశించాం కొత్తయింట్లో- అప్పట్నుంచీ యిక ప్రతిక్షణమూ మా అత్తగారికి చాలా విలువైందిగా కనిపించడం మొద లెట్టింది... పూజగృహంలో అందరి దేముళ్ళతోబాటు లక్ష్మీదేవి వెండి పటం పెట్టి ధూపదీప నైవేద్యాలన్నీ చేసి నమస్కారం చేసుకున్నాం... మావారు పాత యింటికెళ్ళి పడు కున్నారు కొత్తచోటు నిద్రపట్టదని. ఆరాత్రి నేనూ మా అత్తగారూ పూజగదిలోనే ఓమూల చాపేసు కుని పడుకున్నాం... వెనక వంటింటి ముందు పిచ్చిరెడ్డీ పిచ్చీ పడు కున్నారు...

పూజగది కిటికీలోంచి తూర్పు వైపుకు ఎన్ని గజాలు తవ్వాలో నాకు చూపిస్తూ, ఎలా తవ్వాలో, ఎప్పుడు తవ్వాలో రహస్యంగా నాకు చెబుతూ రాత్రి రెండుగంటల దాకా మా అత్తగారు నన్ను నిద్ర పోనివ్వలేదు ... ఆ తర్వాత నా కెప్పుడు నిద్రపట్టిందో తెలీదు- మంచి నిద్రలో వున్న నన్ను తట్టి లేపారు మా అత్తగారు ... "విని పించిందా!" అని అడిగారు రహ స్యంగా ... లేదన్నాను అయో మయంగా నాలుగువేపులా చూసి- ఆమె మళ్ళీ నా చెవిదగ్గిరికొచ్చి "గజ్జెలమోతే! ... లంకెబిందెలు తిరుగుతున్నాయి... అదుగో విను!" అంటూ ఓ మూలకు చూపించారు- ఏదో గజ్జెల శబ్దం వినిపించి ఆగి పోయింది ... ఇంటిపక్కనే ప్రహారీ గోడ అవతల రోడ్డువైపు చాలా గుడిసెలూ, పెంకుటిళ్ళూవున్నాయి. ఒకసారి పై డాబామీదికెళ్ళి చూసి నప్పుడు ఆ పక్క గుడిసెల్లో ఎవరో సంగ్రబ్బండీ వాళ్ళున్నట్లు గుర్తొ చ్చింది ... మా అత్తగారితో ఆ మాటనే ధైర్యం లేక వూరు కున్నాను- మళ్ళీ ఆ గజ్జెల చప్పుడు వినిపిస్తుందేమోనని కాసేపు ఎదురు చూశారు మా అత్తగారు ... ఏమీ వినిపించలా... కాని సడన్‌గా పెద్ద గురక వినిపించడం మొదలెట్టింది.

# మతిమాలిన విధాత

గత భావికాల లోక ౦ సౌందర్య మే
కైక లలనా మూ_ గా నలువ సృజియించె!
కాకున్న నా కను: వలో మిణుంగురుల
కాంతితో వింత నా మ్మేల వికసించె?

జాత్యంధ మీ ప్రప చము యథార్థము నుంత
సాక్షాత్కరించుకో ాలకే అంధుడవి
జాలిపడి నన్నింక ిలిసేయును గాని,
సత్య సర్వస్వ లేశ ్మయిన నెరుగునా?

తన వినూతన సృ: తారుణ్య రాశి చై
తన్య తారళ్యమ్ము ిలపోసి పులకించె!
తమవు శిలగాగ స స్తంభించి, ఆశ్చర్య
తన్మయత నందె వ స్తవమే సుమీ! కాని,

సతతమ్ము విశ్వవిరి తి మనీషి విధాత
సర్వదా శ్రుతి పఠన జడతచే, ముదిమిచే
మతిమాలెనో! హ దయ మాధురీ! పీ కొక్క
మానసమె కూర్ప స్మరియించె నక్కటా!

పి. గణపతి శాస్త్రి

మా అత్తగారి ముఖం ఒకసారి వికసించింది మళ్ళీ... 'విను విను' అంటూ నా భుజం కుదిపారు ... చెవులు రిక్కించి విన్నాను—ఎవరో బ్రహ్మాండమైన గురకానురుడు ఆ పక్క గుడిసెల్లోనే నిద్ర పోతున్నాడని గ్రహించాను...కాని మా అత్తగారు అది మనిషి గురక అంటే నమ్మరు... నోరు మూసుకుని వూరుకున్నాను. నన్ను తన వెంట రమ్మని సంజ్ఞ చేసి శబ్దం రాకుండా పెరటి తలుపు తీశారు ..ఆ వేళప్పుడు పెరటివేపు తోటలోకి వెళ్ళడానికి నా కెందుకో భయంవేసి గుండెలు వేగంగా కొట్టుకోడం మొదలెట్టాయి...విధి లేక మా అత్తగారి వెనకాలే అడుగులో అడుగు వేసుకుంటూ అనుసరించాను ... వెనకవేపు పిచ్చిరెడ్డి, పిచ్చి మంచి నిద్రలో వున్నారు... నిద్దట్లో గూడా పిచ్చి కలవరిస్తోంది '-బ్బ! యీ పెద్దమ్మ పేనాలు కొరుకుద్ది... థూ' అంటూ. దాని ఒంటిమీద వాలిన దోమల్ని చచ్చేట్టు బాదుకుంటోంది... ఆ చీకట్లో మా అత్తగారు ప్రహరీ గోడవేపు నడిచి వెళ్తున్నారని గ్రహించాను.

చుట్టూ మామిడిచెట్లూ, కొబ్బరి చెట్లూ, కీచురాళ్ళ మోతా, కప్పల బెకబెకలూ, దూరాన్నించి వినిపిస్తున్న గురకా, అన్నీ కలిసి మరికాస్త భీతి కలిగించాయి... ప్రహరీ గోడవేపు వెళ్ళేకొద్దీ గురక వినిపించడం తగ్గిపోయింది...ఎక్కడో పిల్లి అరిచే శబ్దం వినిపించింది... అదకూడా మా అత్తగారు శ్రద్ధగా ఆలకించి లంకెబిందెల శబ్దమే అన్నారు ... ఉన్నట్టుండి ప్రహరీ గోడ వెనకనుంచి అప్పుడు పుట్టిన బిడ్డ ఏడుపు వినిపించింది.

(మిగతా 115వ పేజీలో)

# అత్తగారూ, లంకెబిందెలూ

(59 వ పేజీ తరువాయి)

'వినవే వినవే' అంటూ రహస్యంగా నా చెవులో చెప్పారు. నా కెందుకో భయంతో గొంతెండి పోయింది.

'ఎవరిదో బిడ్డ ఏడుపు' అన్నాను గోడ అవతలవేపు మాలవాళ్ళ గుడిసె లున్నాయని గర్తొచ్చి—

'హయ్యో చాదస్తం!—బిడ్డ ఏడవడం గాదే! ... అదంతా లంకె బిందెలు చేసే అల్లరి ... యిక్కడున్నాం ... యిక్కడ తిరుగుతున్నాం .. అని వాటి సంజ్ఞలవన్నీ' అన్నారు రహస్యంగా నాతో.

'సరే యిప్పుడేం చేయాలి మనం' అన్నాను.

'ఏం లేదు పిచ్చిరెడ్డిని ..., కేవు తెప్పించి కొలవమని సన్నిధి ముగ్గుకర్ర వేయించాలి .. లేకపోతే రేపు రాత్రి తవ్వడానికి వీలుండదు' అన్నారు.

'పిచ్చిరెడ్డి ఒక్కడే ఇంతదూరం తవ్వగలడా!' అన్నాను.

'ఓ భేషుగ్గా తవ్వచ్చు... మన్ను తీసిపొయ్యడానికి నువ్వూ, నేనూ పిచ్చి వున్నాంగా ...!' అన్నారు మా అత్తగారు. నా గుండె గుక్కుమంది ... నేను మన్ను తీసి పొయ్యాలట! ... కాసేపటికే బిందెలంటే ఒళ్ళు మండింది .. ఆ దొరికేవేవో యింట్లోనో, యింటి పక్కనో దొరకూడదూ! ... ఎంత దూరం మన్ను తీసి పొయ్యాలింకా మాటలా! ... పైగా ఆమె కూడా మన్ను తీసిపోస్తుందట యీ వయసులో...

'పోనీ ఏకంగా ఎక్కడ దొరుకుతాయనుకున్నారో అక్కడే తవ్విం చేస్తే సరిపోతుందిగా...! పూజగది దగ్గిర్నుంచీ తవ్వకం ఎందుకూ పన్లేని పని! ..' అన్నాను లోలోపల విసుక్కుంటూ...

'హయ్యో పిచ్చిపిల్లా! ఋషులు తెలీక వ్రాశారనుకున్నావా! లక్ష్మి ఎక్కడుంటుందే! ... సాధారణంగా పూజగదిలో నేగా! ... అక్కణ్ణుంచి వస్తూ పోతూ వుంటే దోవంతా లెక్క జూసి తవ్వమన్నారే!... ఇందాక గజ్జెల మోత వినిపించిందా!... మళ్ళీ వినిపించలేదు చూశావా! ... అందుకేనే లక్ష్మిదేవి చంచల అన్నారూ ..' అని మా అత్తగారు చెప్తూంటే చంచల మాట ఎట్లావున్నా ఆమె చెప్పేదంతా నాకు ఏమిటో అయోమయంగా కనిపించింది—

'పద పద పిచ్చిరెడ్డిని లేపి పూజగది దగ్గర్నుంచి ముగ్గుకర్ర వేయించాలి తెల్లారకముందే ..' అంటూ యింటివైపు నడవడం మొదలెట్టారు. హడావిడిగా మా అత్తగారు ... చీకట్లో ఏవో జరజర మావైపుకు వస్తున్నట్లు అనుమానం కలిగింది... ముందుకు వేయబోతున్న కాలు చటుక్కున వెనక్కు తీసుకుని 'ఓయమ్మో పామురో!' అంటూ ఒక్క అరుపు అరిచి ఎగిరి నన్ను వాటేసుకున్నారు మా అత్తగారు... పెద్ద పెద్ద నాగుపాములు నాల్గూ, సారపాములు రెండూ, వాటి పిల్లలు ఆరూ, కట్లపాములు రెండూ వాటి పిల్లలూ సకుటుంబ సపరివారంగా రెండో ఆట సినిమా చూసి యింటికెళ్ళే జనంలాగా మా ముందు నుంచి మెల్లిగా వెళ్ళి చీకట్లో కలిసి



పొయ్యాయ్... నాగుండె కాసేపుఆగి మళ్ళీ పనిచెయ్యడం మొదలెట్టింది... అన్ని పాముల్ని ఒకేసారి నేనెన్నడూ చూళ్ళేదు.. బహుశా ఎవరూ చూసి వుండరేమో!

"హవురా! హవురా! ఎన్ని పాములూ! ఎన్ని రకాల పాములూ! నే పుట్టి బుద్ధెరిగి యిన్ని పాములు చూళ్ళేదు... యీ లెక్కన తోటలో చాలా పాములున్నాయన్నమాట! ఏమేవ్ రేపు ప్రొద్దుటే ముందు పాములు పట్టేవాళ్ళను పిలిపించాలి. తోట్లో వుండే పాముల్నీ పట్టించేసెయ్యాలి ... పైగా రేపట్నుంచీ యీ తవ్వే పనంతా పెట్టేసుకుండా రాత్రుళ్ళే చెయ్యాలాయె!... ఇన్ని పాములు తిరుగుతుంటే ఏం గతీ అంట!... ఓ యమ్మ ఎంత పెద్ద పాములే!" అంటూ గుండెలు బాదుకున్నారు పాముల్నిచూసి హడలెత్తిపోయిన మా అత్తగారు.

మర్నాడు ప్రొద్దుటే పాములు పట్టేవాళ్ళొచ్చారు ... పాములు పట్టించాలన్నారేగాని, మా అత్తగారుగానీ, నేనుగానీ, మర్నాడు పాములు పట్టేవాళ్ళు కావాలని ఎవరికీ చెప్పలేదు... వాళ్ళ కెట్లా తెలిసింది!... అసలు వాళ్ళనెవరు పంపారు!... వాళ్ళను చూస్తుంటే నాకెక్కడలేని ఆశ్చర్యం కలిగింది.

"ఎవరు చెప్పారు మీకు!... మా తోట్లో పాములున్నాయనీ!" అని అడిగాను పాములు పట్టే వాళ్ళను.

"అయ్యోతల్లీ! మా కెవురు చెప్తారు! ఏడ పాములుంటే అడికి మా కాళ్ళీడ్చకొస్తయ్యి" అన్నారు పాములవాళ్ళు."

వెనకనుంచి మా అత్తగారు నా చేతిమీద గోకి, "వీళ్ళు రావడం ఏమిటే వీళ్ళ తెలకాయా! వీళ్ళ నాకు షులే పంపించారు" అన్నారు రహస్యంగా నా చెవులో.

పాములు పట్టేవాళ్ళు రామనాథపురం జిల్లా వైపునుండి వచ్చిన తెలు వాళ్ళు!... ఆంధ్రదేశంలో కడప వేపంతా పాములుపట్టి మెడల్లు పొందిన సర్టిఫికేట్లు మా అత్తగారికి చూపించారు.

ఎత్తు భారం సర్టిఫికేట్లు నాకెందుకురా! ...పాములు పట్టేందుకు ఏం తీసుకుంటూరో ముందు చెప్పండి..." అని అసలు బేరంలోకి దిగారు మా అత్తగారు... వాళ్ళు పాముకు ఒకటికి అయిదు రూపాయలు కావాలన్నారు పట్టినందుకు— మా అత్తగారికి అది ఎక్కువే అని పించినా రాత్రికి తవ్వే పని ముందు పెట్టుకుని అట్టే బేరం చేయడం కూడా మంచిది కాదని సరే అన్నారు...

పాములు పట్టేవాళ్ళ తోట్లో నాలుగుమూలలకూ వెళ్ళి పుట్టలూ, పొదలూ వుండేచోట్ల మోడిపూదడం మొదలెట్టారు ... "ఆ వీళ్ళ తల కాంగ... రాత్రుళు తప్ప పగలు ఓ ఇంగా అవి బయటి కొచ్చి వీళ్ళకు దొరుకుతాయా!..." అంటూ మా అత్తగారు వెళ్ళి మడిగట్టుకున్నారు పాముల గొడవ నాకు వదిలేసి...

నలుగు వైపులనుండీ పెద్ద పెద్ద పాములు పని పట్టుకొచ్చారు... క్రితం రాత్రి చూసిన పాములు గూడా వున్నాయి నాటిల్లో... తోటలో పనివాళ్ళంతా పరిగెత్తుకొచ్చారు. "బాబోయ్! ఎన్ని పాములు! ఎంత పెద్ద పాములు!" అనుకుంటూ,

కేకలు విని మా అత్తగారు కూడా వంటింట్లోంచి పరుగెత్తుకొచ్చారు.

మాడండి పెద్దమ్మోవ్! తోట్లో మీ రెన్ని పాముల్ని పెంచుతూ వుండారో!" అంటూ పట్టుకొచ్చిన పది పాముల్నీ మా అత్తగారి కాళ్ళ ముందర వదిలేశాడు.

"ఓ యమ్మ చచ్చానేవ్!" అంటూ ఒక్క గెంతు గెంతి పక్క నున్న పనివాళ్ళ నులకమంచం ఎక్కారు మడిసంగతి మర్చిపోయిన మా అత్తగారు.

"ఏం భయంలేదు పెద్దమ్మా మా కాడ వేర్లున్నయిగా!" అంటూ పడగలు విప్పి ఆడుతున్న పాముల దగ్గిరికి ఏవో కొన్ని వేర్లు తీసుకు వెళ్ళ చూపించారు పాములవాళ్లు— ఆడ పాములు అలాగే తలలువంచి భూమికి అంటుకుపోయాయి...

"హవురా! హవురా! .. ఏం చిత్రం! ... ఒక్కోటీ ఆదిశేషుడులా గా వున్న పాము ఆ వేరుకు కట్టుబడిందంటే ఆశ్చర్యంగా వుందే! ... అదేం వేరో! ఒరే అబ్బీ! ఆ వేరేదో మాకూ కావాలి..." అని మా అత్త గారంటూండగా నే మరో అయిదు పాములు పట్టుకొచ్చారు యింకో వేపునుంచి .. అవి పెద్దపెద్ద కట్ల పాములు – "హయ్యో! హయ్యో— యిదేం అన్యాయమే! ఒక్కోటీ కొండచిలవల్లా వున్నాయి!...యివేం పాములూ, యిదేంకథా! ... యిన్ని పాములు పెట్టుకొని యీ తోట్లో మనం వుండగలిగే వాళ్ళమాంట! ... ఈరోజు బుద్ధిపుట్టినట్లు పట్టించేయడం మంచిపని అయింది ... అయినా నా చాదస్తంగాని మనం పట్టించడం ఏమిటీ! అన్నీ ఆ బుషులే పట్టిస్తున్నారు!" అని మా అత్తగారంటూంటే ఒక పాములవాడు పెద్ద నాగుపాముని పట్టుకొచ్చాడు.

"ఓయి నాయనోయ్! యిదేం పామేవ్! ... కాళిందీ మర్దనం లాగుంది!... పుట్టి బుద్ధెరిగి యింత పెద్ద పాముల్నీ, యిన్ని రకాల

పాముల్ని నే చూళ్ళేదే నా త
అంటూ మా అత్తగారు ఆ
ర్యంతో గుండెలు బాదుకుంటూం
పాముల వాళ్ళు గిరాకీ చేసుకో
మొదలెట్టారు యిక పట్టలేం
లేస్తోంది వెళ్ళిపోతాం అని
మా అత్తగారు వెలవెలబో
నా వైపు చూశారు.

"తోట్లో వుండే పాములన్నీ
వెళ్ళాల్సిందే" అన్నాను నేను.

"పాముకు పది రూపాయ
పడతాం" అన్నారు – పావ
వాళ్ళు. విధిలేక సరే అనా
మా అత్తగారు. మళ్ళీ పదిపామ
పట్టుకొచ్చారు–'ఏమేవ్ చూశా
దొంగవెధవలు పాముకు పది రూ
యలన్న తర్వాత మళ్ళీ ఎన్ని
కొచ్చారో!" అన్నారు మా
గారు నా చెవులో... ఇంకా వు
యేమో చూడమన్నాం... ఇక
బుట్టలు కట్టేశారు–

"మీ కెట్లా తెలుసురా
లేవనీ!" అని అడిగారు మా
గారు...

"తెలును పెద్దమ్మా ... వుం
పట్టేశాం" అన్నారు ఒకళ్ళనొక
చూసుకుని నవ్వుకుంటూ—

అప్పటికే రెండు గంటలయి
ఎవరూ భోంచెయలేదు...

పట్టిన పాములన్నిటికీ ఎంతి
అని అడిగారు మా అత్తగారు...
రెండు వందల రూపా
లన్నారు.

"ఓరి నాయనోయ్! రెం
వందలే!" అంటూ మా అత్త
గడ్డు తేలేశారు. నాకు న
చ్చింది... పోనీ చిన్న పామ
లెక్క కట్టుకోవద్దని బేరం
దిగారు ... వాళ్ళు అన్నిటికీ
లెక్క అన్నారు... లేకపోతే
పాముల్ని ఒదిలేసి వెళ్తామన్నా.
"ఓరి మీ దుంపతెంచ ఆ పని
మాత్రం చెయ్యకండ్రోయ్! పోతే
పోయింది పీడా డబ్బు మీ కివ్వా
ల్సింది యిచ్చేస్తాను" అంటూ
మా అత్తగారు వెనక్కి తగ్గారు.

నా చెవి దగ్గరికొచ్చి "చూశా
వు టే! ఒదిలేస్తారట వెధవలు!...
అంతా వేషాలు కదూ!... యీ
పాముల్ని తీసుకెళ్ళి అమ్ముకుంటే
కొన్ని వందలు సంపాదిస్తారు...
విషం అమ్ముకుని, వాటి తోళ్ళు
అమ్ముకుని ఎంతయినా లాగం
వుంది వాళ్ళకు ... పైగా బుకా
యిస్తున్నారు వెధవలు" అంటూ
ఏం చెయలేని స్థితిలో పాముల
వాళ్ళను తిట్టిపోశారు మా అత్త
గారు.

"పెద్దమ్మోవ్! డబ్బియ్యండి ...
పోతాం ... ఆకలేస్తావుంది ..."
అంటూ పాములవాళ్ళు తొందర
చేయడం మొదలెట్టారు ...
అంత డబ్బు వాళ్ళ చేతులో
పోయడం యిష్టంలేక మా అత్త
గారికి ఎక్కడలేని ఆరాటం
పట్టుకొంది... మళ్ళీ నా చెవిదగ్గర
కొచ్చి "అదికాదే!– తెలీకడుగుతా,
యీ పాముల్ని మనం యిక్కడే
ఎందుకు చంపించగూడదూ!... రేపు
యీ పాముల్ని తీసుకొచ్చి మనకి
తెలీకుండా తోట్లో ఒదిలేసి మళ్ళీ
పాముల్ని పట్టుకొంటామంటూ వచ్చి
యింత డబ్బూ కావాలంటే ఏం
చేయడం!...' అన్నారు. ఎందుకో
ఒకవిధంగా ఆమె అన్నది నిజమే
ననిపించింది...

'అవును ... అట్లాగూ చెయ్యొచ్చు!
వాళ్ళ వుద్యోగమే అదికదా!..."
అన్నాను.

వెంటనే మా అత్తగారు "ఒరే
అబ్బీ! ఆ పాముల్ని యిక్కడే
చంపి దహనంచేసి పాలు పోయాలి.
లేకపోతే మంచిది కాదు...ఆ పాము
లన్నిటినీ మా కండ్లెదటే చంపండి"
అన్నారు. పాములవాళ్ళు ఒకళ్ళ
మొహాలు ఒకళ్ళు చూసుకున్నారు.
"అమ్మో! అమ్మో! సంపడమే!
వాటిని సంపితే మేం సచ్చామే!...
మా నోటికాడ కూడే అది ...
మాకు శాపం తగులుద్ది ... మేం
సంపం... పట్టిన పాముల్ని సంప
కుండ తీసకెళ్తేనే మళ్ళీ మాకు
పాములు దొరుకుతాయ్ ... మేం
సంపం... కావాలంటే మళ్ళీ వాట్ని
యీటిని ఆడ ఒదిలేస్తాం" అంటూ
బుట్టలు బయటకు తీశారు... మా
అత్తగారి పై ప్రాణాలు పైనే
పొయ్యాయి..."అ! అ! ఆగండ్రా!
ఆగండి! తొందర పడకండి ...
వాటిని వదలడం ఎందుకూ!...
అయినా అది మా కెందుకూ!...
ఏదో వూరికే అన్నాగానీ..."
అంటూ మా అత్తగారు గుటకలు
మింగుతూ నా దగ్గరకొచ్చి రహ
స్యంగా అడిగారు.

"మరిప్పుడేం చేద్దామే!" అని ...

"ముందు అనుకున్నట్లే డబ్బిచ్చి
పంపించేద్దాం; వాళ్ళతో పేచం
ఎందుకూ!..." అన్నాను.

"అవును ... శనివెధవలు ... ఆ
పాములూ, వాళ్ళూ వదిలితే అంతే
చాలు. వెధవపీడా–అంటూ" లోపలి
కెళ్ళి డబ్బు తెచ్చి వాళ్ళ కిస్తూ
మళ్ళీ గేట్లోకొస్తే కాళ్ళు విరగ్గొడతా
నన్నారు. పాములవాళ్ళు డబ్బు
తీసుకుని ఆమె మాటలకు నవ్వు
కుంటూ వెళ్ళిపోయ్యారు. ఆ రోజు
గొప్ప ఘనకార్యం సాధించినంత
సంతోష పడ్డారు మా అత్తగారు.
ఇక ఫర్వాలేదే ... యిక నిర్భ
యంగా పిచ్చిరెడ్డిచేత తవ్వించ
చొచ్చు అన్నారు.

"ఒకవేళ మీ అబ్బాయి అడిగితే
ఏమిటా గోతులని!" ... అని అది
గాను నాకుసడన్‌గాసందేహంవచ్చి.
"అబ్బాయి అడిగితే ఏం చెప్పాలో

నే ముందే ఆలోచించి ... ప్లానేశా! వాడితో ముందే ఒక ఒ బద్ధం ఆడాగా! ఆ ప్రహరీ గో దగిర దేవత లున్నా రనీ! ... అలాగే యింకో నాలుగబద్ధాలాడి నాగేంద్రుడి విగ్రహమో ఆ మూల వుందనీ భూమిలో పాతుకుపోయిన ఆ విగ్రహం తీసి ప్రతిష్ఠ చేయిస్తే మంచిదనినా జాతకంలో వుంది, ఇల్లు కడుతూనే తవ్వించి తీయించాలన్నా రనీ చెప్పాను ...'

'పోనీ వారికినిజం చెప్పేయం!' అన్నాను.

'హవ్వ! యింకేమన్నా వుందా! మీ మామగారి అపరావతారం నీమొగుడు. నన్ను ఎగతాళి చేసి అమ్మ అస్తావిస్తాన పడ్డదని అల్లరి పెట్టడూ!...'.

'మరి కూలివాళ్ళ చేత తవ్వించమంటారేమో ...' అన్నాను వారికి తెలిస్తే ఏమేం అడుగుతారో ఊహించుకుంటూ ...

'అదెట్లా తవ్విస్తాం! అడ్డమైన పని వెధవలూ తవ్వితే కళ్ళుబోవు!... మడిగా తవ్వాలి ... అందుకనీ అర్ధరాత్రి పూటే తవ్వాలని నా జాతకంలో రాసి వుందంటాను. ఇన్ని షరతులు వున్నాయని చెప్తే వాడికే చీకాకు పుట్టి "నీ యిష్టం పోమ్మా" అంటాడు అంటూ మా అత్తగారు నవ్వారు.



నేను గుడ్లప్పజెప్పి నాగేంద్రుడి శిల యీవిడ బుర్రలోకి ఎప్పుడు ప్రవేశించిందా! అని ఆశ్చర్య పడి పోయాను.


ఆ రోజు సాయంకాలమే మా వారు అర్జంట్‌గా కలకత్తా వెళ్ళాల్సివచ్చింది... వారం రోజుల దాకా రానన్నారు ... మా అత్త గారు సంతోష పడిపోతూ నా చెవిలో చెప్పారు ...: 'అబ్బాయి అదీ యిదీ అడుగుతా డంటివే! చూడూ! ఋషులే ముందే ఇవన్నీ ఆలోచించే వుంచారే!... అబ్బాయి యీ సమయంలో వూర్లో లేకుండా బయట వూరు వెళ్ళి రావడం మంచిదిగదూ! ... అంతేనే! మన చేతుల్లో ఏమీ లేదు. మహాత్ములు వాళ్ళు రాశారంటే మరి మాటలా!' అన్నారు మా అత్తగారు తన నాడీ జాతకం వ్రాసిన మహాఋషుల్ని మనసులోనే అభినందించుకుంటూ.

సాయంకాలం ప్లేనుకు మా వారు


ఆంధ్రవారపత్రికలలో ధారావాహికగా ప్రచురించబడి ఆంధ్రపాఠక మహాశయుల విశేషాభిమానాలు పొందిన

త్రైకుంఠపాళి - శ్రీ వేదుల విశాలాక్షి - రు 5-00
అర్పణ - శ్రీ కల రామలక్ష్మి - రు 4-00
పుట్టిల్లు - కె. వి. ఎస్ అచ్యుతవల్లి - రు 3-00
ఎదురీత - శ్రీ కంసెట్టి హనుమంతరావు - రు 2-00

గాయత్రీ పబ్లికేషన్స
ఏలూరు రోడ్ విజయవాడ 2
వి. పి. పద్ధతి లేదు - ముందుగా డబ్బు పంపినవారికి పోస్టు ఖర్చులు ఉచితం

అటు వెళ్తూనే ముందు వే యున్న ఇంటి పక్కింటివాళ్ళు మా కొత్త ఇల్లు చూట్టానికి వచ్చారు వాళ్ళకు తెల్సిన వాళ్లెవళ్లో వుంటే వాళ్ళతో సహా ... 'గృహప్రవేశానికి మమ్మల్ని పిలవకుండా, పరాన్నం పెట్టకుండా, చప్పుడు కాకుండా వచ్చేస్తే వూరుకుంటామా ... వచ్చేశాం రాత్రి భోజనాల ...' అంటూ లోపలికొచ్చారు. మా అత్తగారు ఒక్కక్షణం వెలవెలబోయారు వాళ్ళ మాటలకు — మళ్ళీ వాళ్లు నవ్వుతూ అన్నారని గ్రహించి చాపలువేసి కూర్చోబెట్టి కాఫీ తయారు చేయమన్నారు మంటు తాడితో 'యిప్పుడేం కాలండీ ఆరుగంటలు దాటుతూంటే' అన్నారు వాళ్లు. ఆ రోజు పొద్దుట్నుంచీ తోటలో పాములు పట్టించటంతో భోజనాలు చేయటానికి మూడు గంటలయిందనీ ఇంకా మేం గూడా కాఫీ తీసుకోలేదనీ చెప్పాం. పాముల మాట ఎత్తగానే వాళ్లు ఒకళ్ల ముఖాలు ఒకళ్లు చూసుకున్నారు.

'ఎన్ని పాములు పట్టారండీ బామ్మగారూ! ... ముప్ఫయి పాములేనా! ...' అని అడిగారు ... అవునన్నారు మా అత్తగారు వాళ్ళకెట్లా తెలుసా అని ఆశ్చర్యపడి పోతూ ... ...

'ఆ పాములు పట్టినవాళు రామనాధపురం జిల్లావాళ్ళేనా! ..' అని మళ్ళీ అడిగారు ... 'అవునర్రా! ...' అన్నారు మా అత్తగారు.

'అయ్యో బామ్మగారు గూడా మోసపొయ్యారు ...' అంటూ వాళ్లు పడీపడీ నవ్వడం మొదలెట్టా ... సంగతేమిటో అర్థంగాక మా మా అత్తగారూ ఒకరి ముఖాలు ఒకరం చూసుకున్నాం ...

'ఏమిటర్రా! ... నేను మోసపోవడం ఏమిటీ! ... పాముల్ని నేను కళ్ళారా చూస్తేనూ! ...

'అదే అదే! వాళ్ళ పాముల్నే వాళ్ళు పట్టుకెళ్ళారు. అదే! మీరు కండ్లారా చూశారు ...' అంటూ మళ్ళీ నవ్వడం మొదలెట్టారు.

'వాళ్ళ పాముల్ని వాళ్లు పట్టుకెళ్ళడ మేమిటి! మా తోటలో గాలించి మూల మూలనుండి పట్టుకొస్తేనూ!' అన్నారు మా అత్తగారు.

'ఇక బామ్మగారికి మనం చెప్పి లాభంలేదు ... పేపరు తెప్పించి చదివి వినిపించాల్సిందే' అన్నారొకావిడ.

'పేపరేమిటర్రా! నాకేం బోధపట్టంలేదు. మీరనేదేమిటో!' అన్నారు మా అత్తగారు.

ఒకావిడ మొదలెట్టింది 'అది కాదు బామ్మగారూ ... ఆ పాములు పట్టేవాళ్లు ఒట్టి దొంగ వెధవలట. వాళ్లు పట్టిన ముప్ఫై పాములూ వాళ్ళ దగ్గిరవే! ఎక్కడన్నా తోటా దొడ్డీ వుండే చోటుచూసి ముందు రోజు తీసుకొచ్చి ఎవరూ చూడకుండా ఆ పాముల్ని ఒదిలేస్తారట.. మర్నాడు ఏమీ ఎరగనట్లు పాములు పడతామని వస్తారట...సరే తోటన్న తర్వాత ఒక పామన్నా వుండక పోతుందా అని పట్టమంటాం ... మనం పట్టమనక పోయినా వాళ్ళే వచ్చి మోడివూత్తారట... అంతకుముందు మూడు రోజులు ఆ పాములకు ఆహారం ఏదీ పెట్టకుండా మాడుస్తారట ... పెంపుడు పాములే గనక వాళ్లు మోడి వూదగానే ఆహారం పెడతారనే ఆశతో, అలవాటు ప్రకారం అన్నీ పాలో మంటూ వాళ్ళదగ్గిరికి వచ్చేస్తాయట! అట్లా వాళ్ళు ఆ పాములకి ప్రొక్షిచ్చి పెట్టారట... యిక మనం అది చూసి ఆశ్చర్యపడిపోతూ యింకా వున్నాయేమో చూసి పట్టమంటాం! వాళ్ళు ఒదిలిన ముప్పయి పాముల్ని పట్టుకుని మన దగ్గిర డబ్బు తీసుకెళ్తారు...' అని ఆవిడ చెప్తూంటే మా అత్తగారు గుండెలు కొట్టుకుంటూ 'హవురా! హవురా! ఎంత మోసం! ఎంత దగా! అందుకే ఆ పాముల్ని చూడగానే యింత పెద్ద పాములు మా తోట్లో ఎక్కడున్నాయా! అనుకున్నా! ఎన్ని రకాలు! అడవుల్లో వుండాల్సినయ్యంటేనూ! ... అవునట ... అవి మామూలుగా తోటల్లో దొడ్లల్లో వుండే పాములు కావు. కొన్ని మలబారు వేపువీ, యింకా ఏ దేశాలవో చెప్పారు— అట్లా రకరకాల పాముల్ని వాళ్ళు సంపాదించి, వాటి కోరలు పీకేసి యిట్లా మనల్ని భయపెట్టి, నాటకం ఆడుతున్నారు. ఇదుగో నిన్న వీళ్ళ తోట్లోగూడా ఆ ముప్ఫయి పాముల్ని పట్టుకుని నూటముప్ఫయి రూపాయలు తీసుకున్నారు ... అంటూ ఆవిడతో వచ్చిన వాళ్ళను చూపించింది ... మా అత్తగారికి పాముల వాళ్ళను మింగేద్దామన్నంత కోపం వచ్చింది ... 'అసలా దొంగవెధవల్ని పోలీసుల కెందుకు పట్టించగూడదూ మనం! ...' అన్నారు ...

ఋషులు పంపినవాళ్లు ... అందామనుకొని బయటివాళ్ళున్నారని నోరుమూసుకున్నా ... 'పోలీసులు ప్రస్తుతం వాళ్ళను వెతుకుతున్నారు బామ్మగారూ! ... యిట్లాగే చాలా చోట్ల చేశారని పోలీసులకు తెలిసింది ... మొన్న ఎవరో పేపర్లో కూడా రాశారు యీ విషయం !..'

'అట్లా జెప్పూ! ... దొంగవెధవలు దొరికితే చచ్చేట్టు తన్నాలే... ఎంత అన్యాయం! ... రెండువందల రూపాయిలు! ... ఎవరుతిన్నట్టు! ...'

"పాములవాళ్ళే!..."అంటూ మళ్లీ వాళ్లు పడీ పడి నవ్వారు...

## ఆ రాత్రి

సుమారు పన్నెండుగంటల ప్రాంతాల్లో మా అత్తగారూ నేనూ పెరటివేపు కెళ్ళాం ... పిచ్చిరెడ్డి మేలుకునే వున్నాడు ... పిచ్చి మామూలుగా మంచి నిద్రలో వుంది ... "దాన్ని లేపరా ..." అన్నారు మా అత్తగారు పళ్ళ పటపట కొరుకుతూ రహస్యంగా ... పిచ్చిరెడ్డి తలగోక్కుంటూ "అది లేదు కులే పెద్దమ్మా! ... నేనే చూసుకుంటా ఆ పనంతా" అంటు వినసిగాడు...

"ఓరి నాప సన్యాసీ! ... దాన్ని నువ్వే చెడగొడుతున్నావురా ... ముందు దాన్ని లేపుతావా నాన్నెత్తిన చన్నీళ్ళు పొయ్యనా!" అంటూ మా అత్తగారు చెంబుతీసుకున్నారు.

"నీ కాల్మొక్కతా పెద్దమ్మా దాన్ని లేబ్బాక" అంటూ వాడు మా అత్తగార్ని బ్రతిమాలుకున్నాడు. నేనూ మా అత్తగారితో చెప్పాను రహస్యంగా... "అది కేకలేసి ఏడ్చి అఘాయిత్యం చేస్తే పక్కయింట్లో వాళ్లుగూడా లేస్తారు... అసలు గుట్టు బయటపడుతుందని. "అవునే వ్! అఘాయిత్య ప్పీనుగు ... అంతపనీ చేస్తుంది..." అంటూ చెంబక్కడ పారేసి 'సరే! గడ్డపార తీసుకో' అన్నారు పిచ్చిరెడ్డిని ... "అంతా సిద్ధంగుంచినా ... ఎక్కడ తవ్వాలన్నాడు ... "పూజగూడు దగ్గర్నుంచీ, తెల్లటి ముగ్గుకర్ర కనిపించే లైనులో రెండడుగుల వెడల్పు, రెండడుగుల లోతు తవ్వుకుంటూ వెళ్ళాలి యిరవై గజాల తూర్పు వేపుకు..." అన్నారు. సరేనమ్మా అంటూ తలగుడ్డ చుట్టుకొని తవ్వడం మొదలెట్టాడు. తవ్విన మట్టి నేనూ, మా అత్తగారూ చిన్నచిన్న తట్టల్లో బయటికి తీసిపొయ్యడం మొదలెట్టాం ... కాసేపటికి మా అత్తగారు చెమటలుపట్టి ఆయాసపట్టం మొదలెట్టారు ... ఆమెను వెళ్ళి తులసికోట అరుగుమీద కూర్చోమని నేను ఒక్కత్తె నే మన్ను తీసి పొయ్యడం మొదలెట్టాను. దాదావు పదిగజాల దూరం తవ్వేకెళ్ళేసరికి రాత్రి రెండుగంటలయింది... మట్టి తీసిపోసి ఒళ్ళలిసి చల్లగాలికి హాయిగా ఆ మట్టిమీదేపడి నిద్రపోదామనిపించింది ... మా అత్తగారు తులసికోట అరుగుమీద ఎప్పుడు నడుం వాల్చారో ... మంచి నిద్రలో వున్నారు చూస్తే... పిచ్చిరెడ్డి మధ్య మధ్య పంపు దగ్గిరికెళ్ళి నీళ్ళు తాగి వస్తూ తవ్వుకుంటూ పోతున్నాడు... నేను మట్టి తీసి పొయ్యడంచూసి వాడు బాధపడుతూ "ఏందమ్మా మీకీ కష్టం... ఎందుకమ్మా యింత రాత్రేళ తవ్వమంటారు పెద్దమ్మగారు!..." అని అడిగాడు...

"దేవుడి బొమ్మలు దొరుకుతాయట ... అవి రాత్రి పూట తవ్వి తీయాలట..."అన్నాను మా అత్తగారు నేర్పించిన పాఠం ఒప్పగించినట్లు... యింక వాడు మాట్లాడలేదు... తెల్లవారుఝాము నాలుగు గంటలకు యిరవై గజాలూ తవ్వేశాడు తూర్పువేపుకు... యిక దక్షిణానికి తిరగాలి ... వెళ్ళి మా అత్తగార్ని లేపాను... ఆమె తుళ్ళిపడి లేచి నన్నుచూసి అంతవరకూ నేనేం చేస్తున్నానో గుర్తొచ్చి నా ఒళ్లంతా పట్టి "అయ్యో నా నిద్ర పాడుగానూ!... నేను నిద్రపోయానుకే! యింతసేపూ ఒక్కత్తెవూ ఆ మన్ను తీసి పోస్తున్నావన్నమాట! ... నా బుద్ధి భుగ్గిగానూ! ... ఏం పని చేశానూ! ... నిన్నెంత కష్టపెట్టానూ ..." అని నొచ్చుకుంటూ అంతవరకూ తవ్విన చోటంతా వెళ్ళి చూశారు... "యిక రేపు మిగతాది తవ్వేస్తే పని అయిపోతుంది..." అంటూ సంతోష పడిపోయారు... "ఇక నువ్వెళ్ళి పడుకో మ్మా కాసేపూ!" ... అంటూ పిచ్చిరెడ్డిని చూసి "ఒరేయ్! రేపటితో యీ పని అయిపోవాలె... రేపైనా నువ్వు



పిచ్చిని లేపి తీసుకు రాకపోతే నే నూరుకోను... బిడ్డ ఒంటరిగా ఎంత కష్టపడ్డది! ...అలవాటు లేని మట్టి పని దాని నెత్తికెత్తి నేను వేరే గాడిదలాగా నిద్రపోయాను..

ఛీ ఛీ ఎందుకట్టుకున్నావురా అ కొరకదాని కొయ్యను!...' అంటూ ప్రొద్దుటే వాడికీ పిచ్చికి అక్షింతలు వేశారు...

"ఏమైనా విగ్రహాలు కనిపించాయా!" అన్నారు పిచ్చిరెడ్డి పినేట్లు వాడు చూడకుండా నాకు సౌంజ్ఞ చేస్తూ...

"లేదు" అన్నాను ఆమె అది గింది అర్థం అయిందన్నట్లు...

అప్పటికీ ఆమెకు సందేహం తీరక నా చెవుదగ్గరకొచ్చి అడిగారు. "పిచ్చిరెడ్డి ఏమైనా అడిగాడా!" అని. "అడిగాడు... అర్ధరాత్రిపూట తవ్వి తీయాలి ఆ దేవుడి బొమ్మలని చెప్పాను...'

"హరి దొంగవెధవా! అసలు వీడి కెందుకూ ఈ ఆరాలన్నీ, నోరు మూసుకు పనిచేసుకు పోవాలిగానీ! పెళ్ళాన్ని లేపి పనిచేయించే దమ్ము శ్లేపు పానీముచ్చు వెధవకు! ఈ వివరాలెందుకో! తెలంగాణా వాళ్ళే అంతేనే!" అన్నారు.

మా అత్తగారు అనుకున్న ప్రకారం మర్నాడు రాత్రి త్వరగానే తవ్వడం అరంభించి ప్రహరీ గోడ దగ్గిరికి చేరుకున్నాం ... మా అత్తగారు నిద్ర మేలుకోడానికి విశ్వప్రయత్నం చేశారు ... "కాస్త అట్లాపడుంవాలుస్తానే ..." అంటూ వెళ్ళి తులసికోట అరుగుమీద వాలారు... అంతే ... మామిడిచెట్టు దగ్గర్నుంచి ప్రహరీగోడ వరకూ ఋషులు చెప్పిన లెక్క రెండడుగుల లోతు, రెండడుగుల వెడల్పయితే నేను ఎందుకయినా మంచిదని ఆయిదడుగుల వెడల్పా గాడడుగుల లోతు తవ్వుతున్నాను పిచ్చిరెడ్డిని ... ప్రహరీ గోడ పక్కకూ తవ్వుకుంటూ వెళ్ళాక గోడ దగ్గర గడ్డపారకు ఏదో "ఖంగ్" ని తగిలిందని పిచ్చిరెడ్డి ఆగాడు— ంభ్రమాశ్చర్యాలు పెనవేసున్నాయి నన్ను! ఋషులు ఎంత కట్టుగా చెప్పారు! మా అత్తగార్ని నిద్ర లేపడానికి పరుగెత్తాను తులసికోట దగ్గిరికి ... ఆమెను తట్టి లేపాను... లేస్తూనే ఆమూలుగా తన్ను తను తిట్టుకుంటూ, తన నిద్రను శపించుకుంటూ లేచారు. ఆలస్యం చెయ్యకుండా ఆవిడ చెవిలో చెప్పాను... ఒక ఆమె ఒళ్ళు తెలీని సంతోషంతో తబ్బిబ్బైపోయారు...

"ఇంకా వాడక్కడే తవ్వుతున్నాడా!..." అని అడిగారు ఒన్‌గా ఆమె కెదో సందేహం గా...

"లేదు ఆపేయమన్నాను .... అక్కడే వున్నాడు..."అన్నాను...

"పద పద పద ముందు వాణ్ణక్కడించి పంపించెయ్యాలె .... యింకేనా వుందా...." అంటూ అంతకట్లోనూ అరవైయేండ్ల మా అత్తగారు పరుగెత్తడం మొదలెట్టారు ప్రహరీ గోడవేపుకు... సడన్‌గా ఒకట ఆగి, "వాడి కండ్లకేమీ కనపడ్డదుగదా" అని అడిగారు రహస్యంగా ...

లేదన్నాను...

ఆమే, నేనూ, ప్రహరీగోడ దగ్గిరి కొసరికి పిచ్చిరెడ్డి గోడ కానుకుని ముకుపట్లు పడుతున్నాడు....మా అత్తగారు వాణ్ణిలేపి "యిక వెళ్ళి నువ్వు కాసేపు పడుకోరా!... పాపం నా రోజునా దూరం తవ్వావూ!... గహం తర్వాత స్నానంచేసి నేను బడిగా తీయించాల్లే నువ్వెళ్లు...." అంటూ వాణ్ణి అక్కణ్ణుంచి తరిమారు... గడ్డపార అక్కడే వదేసి వాడు యింటి తట్టు వెళ్ళాడు... వాడటు వెళ్తూనే ఆ గడ్డపార నాచేతి కిచ్చారు...

'శ్రీహరీ! ఏమిటీ పరీక్ష!...' బొబ్బలెక్కి పుండ్లయి పోయివ నా రెండు చేతులూ గడ్డపార పట్టుకో లేక నణికాయి.... మూడడుగుల లోతుకుదిగి నేను తవ్వాలంటే నా చేత అవుతుందా!...

నా అవస్థ పసిగట్టిన మా అత్తగారు చాలా అనునయంగా "ఏం ఫర్వాలేదే!... నేనున్నానుగా! ... యింత కష్టపడ్డావు... ఈ కాసేపూ కష్టపడితే ఆ పుణ్యం అంతా నీదే!" అన్నారు... సరే! దిగాను గడ్డపార తీసుకుని మూడడుగుల లోతు గోతిలోకి... మళ్ళీ గడ్డపారకు "ఖంగ్"న తగిలింది తవ్వుతూంటే— మా అత్తగారి ఒళ్ళు పులకరించినట్లయి "అదేనే అదే! ఆ శబ్దం వస్తుందనే మహానుభావులు ఋషులు వ్రాశారు! ఎంత సత్యం... ఎంత సత్యం! ... చూస్తూ! చుట్టూ తవ్వు ... సులభంగా బయటికి తియ్యొచ్చు – లేకపోతే లంకె తెగి బిందెలు పాడయి పోతాయి–" అంటూ తనూ మట్టి మెట్లమీదుగా కష్టపడి గోతిలోకి దిగారు. తవ్వుతూంటే ఏదో రెండడుగుల వెడల్పూ, పొడవూ వుండేది భూమిలో పాతుకుని వుందని తెలుస్తోంది ... ... ఒక వేపునుంచి గడ్డపారతో పెల్లగించబోయాను... నావల్లకాలేదు... మా అత్తగారుకూడా ప్రయత్నించారు... మా యిద్దరివల్లా కాలేదు... "అబ్బో చాలా బరువే, అవును మరి! పాతకాలంనాటి బంగారు మొహరీలూ వెండిరూపాయిలూనాయె! ... బరువంటే బరువుగా దూ! ..." అంటూ లోలోపలే మురిసిపోతున్న మా అత్తగారు, తన బలం అంతా

ఉపయోగించి నాకు సహాయ పడ్డారు ... అతి కష్టంమీద ఒకవైపు కాస్త కదిలించ గలిగాం ... తక్షణం గడ్డపార్ర కిందనుంచి తేళ్లూ, మంత్ర గబ్బలూ చీమల పుట్టలోనుంచి నుంచి వచ్చినట్లు బయటికి రావడం మొదలెట్టాయి ... వెంటనే గడ్డపార కిందపడేసి మా అత్తగార్ని పైకి నెట్టి నేనూ బయటపడే సరికి దేవుడు కనిపించాడు ... అన్ని తేళ్ళమంత్రగబ్బలూ బయటికి రావడంచూసి మా అత్తగారు నా వైపు అదోవిధంగా చూశారు ...తక్షణం నేను గ్రహించాను ... నేన చూస్తున్నందువల్ల [illegible] ఆవిధంగా కనబడుతున్నాయని ఆమె అనుకుంటోందని .. వెంట దూరంగా వెళ్ళి నిలబడ్డాను .. నా గ్రహింపు శక్తిని ఆమె మనసులో నేఅభినందించి వుంటారనుకుంటా ... నన్నుచూసి చిరునవ్వుతో త పంకించారు ... కాని ఆమె ఏ చేయ దలచుకున్నారో నాకు బో పళ్ళేదు ... ఒకవేళ అవన్నీ ని మైన తేళ్ళూ మంత్రగబ్బలూ అయి యీవిడ మొహిరీలూ, నగలూ, అ కుని ఎక్కడ ముట్టుకుంటుందో న భయంవేసింది ... ముట్టుకోవద్దం ఏమంటుందో ... ఎట్లా ... అవి కూడా తటపటాయిస్తోంద గ్రహించాను ... కాస్త ధైర్యంచే దగ్గర కెళ్ళి "మీ కెట్లా కనిపిస్తున్నాం అవన్నీ ..." అని అడిగాను.

"నాకు ఆ మంత్రగబ్బలే కనిపిస్తున్నాయే ... ఒకవేళ ముట్టుకుంటే బంగారం అయిపోతే యేమో! ..." అన్నారు .. వద్దన్నాను ...

"మరి ఎట్లాగే!" అన్నారు ...

"ముందసలా గడ్డపారకు తగిలిందేమిటో చూద్దాం ..." అన్నాను. సరేనన్నారు మా అత్తగారు ... పైన మట్టిమూసుకుని వున్న ఆఘనపదార్థం మీద, దగ్గర్లో వున్న భావిలో నుంచి తోడి నాలుగు బిందెలు నీళ్లు తెచ్చిపోసి కూర్చిలెటు వేసి చూశాను ... నా కండ్లను నేనే నమ్మలేక పోయాను ... కథల్లో వింటాం! సినిమాలో చూస్తాం! ... నిజంగా జరుగుతుందంటే అట్లాంటివి నమ్మడానికి ఎంత మాత్రం వీల్లేదు ... మా అత్తగారు ఏదైతే అబద్ధమని ఆడారో, ... 'ఆ నాగేంద్రుడి శిలే' దొరికింది.... రెండు పాములు మెలికవేసుకొని వున్నట్లు చెక్కబడ్డ' శిల ... మా అత్తగార్ని పిల్చి చూపించాను ... 'ఆ' అంటూ మా అత్తగారు షాక్ తిన్నట్లు ఫిట్ వచ్చి పడిపోయారు ...

పక్కనే కూర్చున్నాను ఆమె లేచేవరకూ నీళ్ళబిందె పక్కన పెట్టుకుని.



□□□